ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 22, మార్చి 2024 16 పేజీలు



రంజాన్ వేళలు

ఇఫ్తార్
సా॥ 06 : 34

సహర్
ఉ॥ 05 : 04

## పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



16వ పేజీలో...





# పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి వి.పి.గౌతమ్

**ఖమ్మం, మార్చి21,ప్రభాతవార్త:** ఓటర్లకు,పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక వసతుల కల్పన చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి.గౌతమ్ తెలిపారు. గురువారం కలెక్టర్ ఖమ్మంనగర పాలక సంస్థ పరిధిలోని కస్బాబజార్, సుందరయ్యనగర్, ఖాజీపుర,శాంతినగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు సందర్శించి, పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్ టాయిలెట్ తదితర అన్ని మౌలిక సదుపాయాలు వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.మిషన్ భగీరథ నీటి సరఫరా లేని చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు అవసరమున్న చోట పెయింటింగ్ వేయాలని, టాయిలెట్లలో రన్నింగ్ వాటర్ ఉండాలన్నారు.ఫ్యాన్లు,

వివరాలు 2లో..

2వ పేజీలో...

# చుట్టపు చూపు.. ఉద్యోగులు




## స్థానికంగా ఉండని పంచాయతీ కార్యదర్శులు

సమయమంతా ప్రయాణానికే..
ఎప్పుడు వాస్తారో ఎప్పుడు వెళ్తారో తెలియదు
స్థానికంగా ఉండని ఉద్యోగులు
అధ్వాన్నంగా పారిశుద్ధ్య పనులు
వాటర్ ట్యాంకులు క్లీన్ చేసి ఎన్నాళ్లైందో..
పల్లెల్లో పడకేసిన పారిశుద్ధ్య పనులు
కొరవడిన అధికారల పర్యవేక్షణ

**చర్ల ప్రభాతవార్త:** ప్రజా ఆరోగ్యం పట్ల ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది. పారిశుద్ధ్యం పట్ల పంచాయతీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పల్లెల్లో ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఐదువందల జనాభా కలిగి ఉన్న గ్రామాలను తండాలను పంచాయతీలుగా మార్చి ఆయా పంచాయతీలకు కార్యదర్శిలను నియమించింది. పల్లెలు బాగున్నప్పుడే పట్టణాలు అభివృద్ధి చెందుతాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీలకు ప్రత్యేక నిధులను కేటాయించింది. ప్రభుత్వం పంచాయతీలలో పారిశుద్ధ్య పనులు పారదర్శకంగా జరగాలని, అలా కాదని ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వేటు తప్పదని సంకేతాలు ఇచ్చింది. కాని మండలంలో పంచాయతీ కార్యదర్శుల పనితీరు అధ్వాన్నంగా తయారైంది. వారు ఎప్పుడు విధులకు వస్తారో ఎప్పుడు వెళ్తారో

2 లో..






అర్ధరాత్రి ఇసుక తోలకాలు
ట్రాక్టర్‌లు, లారీలలో డంపింగ్
పట్టించుకునే నాధుడే కరువు

# ష్.. గప్ చుప్..!

## భద్రాచలంలో ఇసుక దందా

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం పుణ్యక్షేత్రంలో అర్ధరాత్రి అక్రమం రాజ్యమేలుతోంది. ఇసుక దందా యథేశ్ఛగా కొనసాగుతోంది. ట్రాక్టర్‌లు, లారీలల్లో ఇసుక తోలకాలు జోరుగా సాగుతున్నాయి. ఇక్కడ అధికారిక ఇసుక ర్యాంపు ఇంకా ప్రారంభానికి నోచుకోలేదు. కానీ ఇసుకాసురుల సెట్టింగ్‌తో ఇసుక వ్యాపారం మూడు లారీలు ... ఆరు ట్రాక్టర్‌లుగా విరాజిల్లుతోంది. పట్టణంలో నిఘా నిద్రపోతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇందుకు సంబంధించి ప్రభాతవార్త అందిస్తున్న వివరాలు..

-భద్రాచలంలో ఇసుక దందా

భద్రాచలం పట్టణంలో విచ్చలవిడిగా ఇండ్ల నిర్మాణాలు సాగుతున్నాయి. వీటికి పెద్ద ఎత్తున ఇసుక కావాల్సి ఉంది. కానీ భద్రాచలంలో అధికారిక ఇసుక ర్యాంపు లేదు. ఇండ్ల నిర్మాణదారుల అవసరాలను ఎంచక్క స్థానిక ఇసుక వ్యాపారులు తీర్చేస్తున్నారు. అడిగే నాధుడే కరువ్వడంతో ఇష్టారాజ్యంగా అక్రమ ఇసుక తోలకాలు జరిగిపోతున్నాయి. అర్ధరాత్రి ఇసుక దందా సాగుతోంది. ట్రాక్టర్‌లతో పాటు లారీలలో కూడా ఈ సమయంలో ఇసుక తోలకాలు జరుగుతుండడం గమనార్హం. ఎక్కడి నుంచి మరి ఈ ఇసుక వస్తుందో ప్రశ్నార్ధకం. సమీప ఆంధ్ర ఇసుక ర్యాంపు నుంచి పెద్ద ఎత్తున ట్రాక్టర్‌లలో ఇసుక తోలకాలు పట్టణంలోకి



8 లో..

# రహదారుల కబ్జాకోర్లు

గుట్టుచప్పుడుకాకుండా రాత్రి సమయంలో నిర్మాణ పనులు చేయిస్తున్న వైనం

## ష్... గప్ చుప్ ...!

(మొదటి పేజీ తరువాయి..)

జరుగుతున్నాయని తెలుస్తోంది. కొందరు ఇసుక ట్రాక్టర్ల యజమానులు ఈ తతంగాన్ని సాగిస్తున్నారని సమాచారం. ఇక లారీలలో వస్తున్న ఇసుక ఇతర మండలాల నుంచి భద్రాచలంకు చేరుకుంటున్నట్లు తెలుస్తుంది. రాత్రి పూట దొడ్డి దారిన ఈ ఇసుక డంపింగ్ సాగుతుంది. ఇంత పెద్ద ఎత్తున ఇసుక తోలకాలు జరుగుతున్నా నిఘా ఎందుకు నిద్రపోతుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పట్టణంలోని పలు కూడళ్ళల్లో చెక్‌పోస్టులు కూడా ఏర్పాటు చేశారు. అయినప్పటికి పట్టణంలోకి ఇసుక ఎలాగ వస్తుందో అంతు చిక్కని విధంగా మారింది. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఇసుక డంపింగ్‌లు కూడా తరుచూ దర్శనమిస్తుండడం గమనార్హం. పెద్ద పెద్ద ఇండ్ల నిర్మాణాల ఎదుట ఈ ఇసుక డంపింగ్‌లు కనిపిస్తూనే ఉన్నాయి.

-ట్రాక్టర్లు, లారీలలో డంపింగ్

అక్రమ ఇసుక రవాణా రాజ్యమేలుతోంది. ట్రాక్టర్లు, లారీలల్లో ఇసుక తోలకాలు పెద్ద ఎత్తున సాగుతున్నాయి. ప్రస్తుతం భద్రాద్రికొత్తగూడెం జిల్లాల్లో మూడు ప్రాంతాలలో మాత్రమే అధికారిక ఇసుక ర్యాంపు కొనసాగుతుంది. అక్కడి నుంచి ఇసుక పెద్ద పెద్ద పట్టణాలకు తరలిపోతుంది. అయితే రాత్రి వేళ ఇసుక లారీలు భద్రాచలంలోకి ప్రవేశిస్తుండడం గమనార్హం. వీటికి ఎటువంటి అనుమతులు లేకపోయినా ఇసుకాసురులు ఇదే పనిగా తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఇటీవల అక్రమ ఇసుక రవాణాపై జిల్లా వ్యాప్తంగా 10 చోట్ల చెక్‌పోస్టులు పెట్టారు. టీఎస్ఎండీసీ కూడా కొన్ని చోట్ల చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడం జరిగింది. భద్రాచలం పట్టణంలో కూడా ఈ చెక్‌పోస్టులు ఉన్నప్పటికి ఇవి ప్రేక్షకపాత్ర పోషిస్తున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాత్రి వేళ ఇసుక తోలకాలు జరుగుతుండడంతో తాము ఏం చేయగలమని సంబంధిత శాఖ సమాధానం చెపుతున్నట్లు తెలుస్తోంది. త్వరలో భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో కొత్తగా పది ఇసుక ర్యాంపులు ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే వీటికి అనుమతులు కూడా లభించినట్లు సమాచారం. చర్ల మండలానికి సంబంధించి ఒక ర్యాంపులో అర్ధరాత్రి ఇసుక డంపింగ్ యంత్రాల సహాయంతో పెద్ద ఎత్తున చేస్తున్నట్లు తెలుస్తోంది. మరో ఇసుక ర్యాంపుకు సంబంధించి ఎటువంటి అనుమతులు లేకుండా చెరువు నుంచి మట్టి తోలకాలు జరుగుతుండగా .. అక్కడి రెవెన్యూ అధికారులు పట్టుకుని సంబంధిత వాహనాలను పట్టుకున్నట్లు తెలిసింది.

## చుట్టపు చూపు ఉద్యోగులు

(మొదటి పేజీ తరువాయి..)

తెలియని పరిస్థితి నెలకొంది. ఇదేమని అడిగే నాధుడు లేకపోవడంతో మండలంలో ఆయా పంచాయతీలలో పారిశుద్ధ్య పనులు అధ్వాన్నంగా తయారైంది. దీంతో దోమలు పెరిగి డెంగీ మలేరియా వంటి వ్యాధులతో పాటు కలుషిత నీరు త్రాగి ప్రజలు అనారోగ్యానికి గురౌతున్నారు.

-చుట్టపుచూపు ఉద్యోగులు

ప్రజా ఆరోగ్యం పట్ల ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోని పాలన అందిస్తుంటే ప్రజా అవసరాలను గుర్తించి పనులు చేయాల్సిన పంచాయతీ కార్యదర్శులు చుట్టపు చూపు ఉద్యోగులుగా మారారు. చర్ల మండలంలో ఇరవై ఆరు పంచాయతీలు ఉండగా ఆయా పంచాయతీల్లో కార్యదర్శులుగా పనిచేస్తున్న వీరు స్థానికంగా ఉండి విధులు నిర్వహించకుండా పట్టణాల్లో నివాసం ఉండి ఇక్కడ విధులు నిర్వహిస్తున్నారు. వీరందరూ విధులకు ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో ఎవరికీ తెలియని పరిస్థితి నెలకొంది. ఆయా పంచాయతీలలో పనుల కోసం వచ్చే ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

-అధ్వాన్నంగా పారిశుద్ధ్య పనులు

పంచాయతీలలో పారిశుద్ధ్య పనులు అధ్వానంగా ఉన్నాయి. గ్రామాలలో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతుంది. పంచాయతీలకు పారిశుద్ధ్య పనుల కోసం కేటాయించిన ట్రాక్టర్లు అలంకార ప్రాయంగా మారాయి. వీటి నిర్వహణ అంతంత మాత్రమే ఉంది. దీంతో చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడేస్తున్నారు. డంపింగ్ యార్డులు వెలవెలబోతున్నాయి.

-వాటర్ ట్యాంక్‌లు క్లీన్ చేసి ఎన్నాళ్ళైందో..

ఎండాకాలం సీజన్ ప్రారంభం అవ్వడంతో కొన్ని గ్రామాల ప్రజలు అప్పుడే త్రాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారు. గ్రామాలలో ప్రజలు త్రాగునీటి అవసరాలను గుర్తించి ఉన్నతాధికారులకు నివేదికలు అంది త్రాగునీటి అవసరాలను గుర్తించాల్సిన కార్యదర్శులే అందుబాటులో లేకపోవడం పంచాయతీల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మిషన్ భగీరథ మంచినీటి నిర్వహణ పంచాయతీలకు కేటాయించారు. వాటర్ ట్యాంకులైతే నిర్మించారు. కాని వాటిని క్లీనింగ్ మరిచారు. క్లీనింగ్ చెయ్యకపోవడం వలన కలుషిత నీరు త్రాగి ప్రజలు అనారోగ్యం పాలౌతున్నారు. ఇటీవల కొత్తపల్లి రాళ్లగూడెం గ్రామాల ప్రజలు తీవ్రమైన జ్వరంతో బాధపడ్డారు. కలుషిత నీటి వలనే అనారోగ్యం పాలైనట్లు వైద్యారోగ్యశాఖ అధికారులు సైతం భావించారు. అక్కడ ట్యాంకుల ద్వారా వచ్చిన నీటిని టెస్టింగ్‌కి పంపించారు.

-కొరవడిన అధికారుల పర్యవేక్షణ

గ్రామాలలో ప్రజా అవసరాలను గుర్తించి అందుకు తగినట్లు పనిచేయాల్సిన పంచాయతీ అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శులు పనితీరుపై అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో వారి ఇష్ట ఉన్నప్పుడు విధులకు హాజరవుతున్నారు. గ్రామపంచాయతీల పాలకమడలి పదవికాలం పూర్తి అవడంతో సర్పంచ్, ఉప సర్పంచ్‌లు లేకపోవడంతో అజమాయిషీ చేసే వాళ్లే లేకుండా పోయారు. పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించినా వారి విధుల్లోనే తలమునలౌతున్నారు. అదనపు బాధ్యతలు వారికి భారంగా మారాయి. పంచాయతీలపై అజమాయిషీ చేసే ఎంపీవో ఎంపిడివోలు కొత్తవారు కావడంతో మండలంపై పట్టులేక పోయింది. కేవలం పంచాయతీ కార్యదర్శులు చుట్టపు చూపు ఉద్యోగులుగానే మారారు. ప్రభుత్వాలు ఎంతో ముందు చూపుతో ప్రజా అవసరాలను గుర్తించి చిన్న చిన్న పంచాయతీలు మార్చి నిధులు విడుదల చేస్తుంటే పంచాయతీలకు వచ్చే నిధులను దొడ్డిదారిలో మళ్లించి జేబులు నింపుకుంటున్నారు. కొందరు కార్యదర్శులు మండలంలో పంచాయతీలలో అవినీతి కార్యదర్శులపై అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కార్యదర్శులు స్థానికంగా ఉండే విధంగా చర్యలు తీసుకొని ప్రజా అవసరాలు తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

-స్థానికంగా ఉండని కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలి

-సీపీఎం మండల కార్యదర్శి కారం నరేష్



పాలక మండలి పదవి కాలం పూర్తికావడంతో కార్య దర్శులపై అజ మాయిసీ లేకపోవడంతో వారి పనితీరు అధ్వాన్నంగా మారిది. స్పెషల్ ఆఫీసర్లను నియమించి ఏమాత్రం ఉపయోగం లేకుండా పోయింది. స్థానికంగా ఉండని కార్యదర్శిలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

-పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

-సిపిఐ జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల తాతాజీ



ఎండాకాలం సీజన్ ప్రారంభం అవ్వడంతో మారుమూల గ్రామాల ప్రజలు త్రాగునీటి ఎద్దడిని ఎదు ర్కొంటున్నారు. తా గునీటి సమస్య లేకుండా చూడాలని, గ్రామాలలో వాటర్ ట్యాంకులను విధిగా క్లీన్ చెయ్యాని అన్నారు. పారిశుద్ధ్య పనులు కార్యదర్శిల పనితీరుపై అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు.

-పనితీరు మెరుగు పర్చుకోకుంటే చర్యలు తప్పవు

-కార్యదర్శిలు స్థానికంగానే ఉండాలి: ఎంపీడీవో ఈదయ్య



పంచాయతీ కార్యదర్శిలు మండల హెడ్ క్వార్టర్‌లో ఉండి విధులు నిర్వహించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో ఈదయ్య ప్రభాతవార్తకు తెలిపారు. ఎండాకాలం సీజన్ ప్రారంభం అయ్యిందని, గ్రామాల్లో ప్రజలకు త్రాగునీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలని అన్నారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక వసతుల కల్పన

(మొదటి పేజీ తరువాయి..)

లైట్లు సరిపోను వుండేలా చర్యలు చేపట్టాలన్నారు.భద్రతాపరంగా చర్యలు తీసుకోవాలని, కాంపౌండ్ వాల్ లేని పోలింగ్ కేంద్రాలకు వెంటనే కాంపౌండ్ వాల్ ఏర్పాట్లు చేయాలన్నారు.ఒకే లోకేషన్‌లో ఒకటి కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ఉన్న చోట క్యూలదీద సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు.స్వీప్ కార్యచరణలో భాగంగా కాంపౌండ్ గోడలపై ఓటరు అవగాహనకు సంబంధించి నినాదాలు వ్రాయించాలన్నారు.భద్రత పరంగా అన్ని చర్యలు చేపట్టాలన్నారు.ప్రజలకు పాఠశాలను చూడగానే ఇందులో పోలింగ్ కేంద్రం ఉన్నదనే ప్రత్యేకత కనిపించాలని కలెక్టర్ అన్నారు.ఈ కలెక్టర్ తనిఖీ సందర్భంలో మున్సిపల్ ఈఈ కృష్ణలాల్, మండల విద్యాధికారి శ్రీనివాసరావు, ఖమ్మం అర్బన్ తహశీల్దార్ సిహెచ్.స్వామి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్ర బస్సు జప్తునకు కోర్టు ఆదేశం

ఖమ్మంలీగల్, మార్చి21, ప్రభాతవార్త:-

జిల్లా కోర్టు ఆదేశించిన రోడ్డు ప్రమాదం కేసులో పరిహారాన్ని కోర్టులో జమచేయనందుకు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు చెందిన ఇంద్రబస్సును జప్తు చేయాలని ఐదవ అదనపు జిల్లా న్యాయమూర్తి దేవినేని రామప్రసాదరావు ఉత్తర్వులు జారీ చేశారు.కేసు వివరాలోకెళితే ఖమ్మం రూరల్ మండలంలోని పల్లెగూడెంకు చెందిన విద్యార్థి నల్గొండ వాసి చంద్రకాంత్‌ను నల్గొండ జిల్లాలోని హాలియా పోలీస్ స్టేషన్ పరిధిలో 2019 అక్టోబర్ 14న తెలంగాణకు చెందిన ఆర్టీసి బస్సు ఢీకొట్టడంతో అతని కుడి పాదమునకు తీవ్రగాయం కావడంతో చంద్రకాంత్ తనకు 10లక్షలు నష్టపరిహారం చెల్లించాలని ఖమ్మంజిల్లా కోర్టు నందు 2020 సెప్టెంబర్ 30న రోడ్డు ప్రమాద పరిహార కేసు తెలంగాణ రాష్ట్ర ఆర్టీసి సంస్థపై దాఖలు చేశారు.కేసు విచారణ అనంతరం వాదనలు విన్న ఐదో అదనపు జిల్లా న్యాయమూర్తి బాధితునికి రూ.6,14,630/-లు 7.5శాతం వడ్డీతో సహా కేసు దాఖలు చేసిన తారీఖు నుండి బాధితునికి చెల్లించాలని టిఎస్ఆర్టీసి మేనేజింగ్ డైరెక్టర్‌ను ఆదేశించింది.కోర్టు ఆదేశాలను అమలు చేయకపోవడంతో పిటిషనర్ చంద్రకాంత్ న్యాయస్థానంలో ఇ.పి దాఖలు చేయడంతో పాటు ఇంద్రబస్సును జప్తు చేయడం కొరకు ఆదేశాలు ఇయ్యాలని కోరగా న్యాయస్థానం ఇంద్రబస్సును జప్తు చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది.పిటిషనర్ తరుపున న్యాయవాదిగా ఇమ్మడి లక్ష్మీనారాయణ వాదించారు.

## అట్టహాసంగా 'హ్యాపీ కిడ్స్' 8వ వార్షికోత్సవ వేడుకలు

**అబ్బుర పరిచిన చిన్నారుల కాంతారా నృత్యం, కరాటే స్టంట్స్**

ఖమ్మం రూరల్, మార్చి 21, ప్రభాతవార్త



ఖమ్మం రూరల్ మండలం లోని వరంగల్ క్రాస్ రోడ్డులో గల హ్యాపీ కిడ్స్ స్కూల్ 8వ వార్షికోత్సవ వేడుకలు బుధ వారం రాత్రి అట్టహాసంగా జరిగాయి. ముఖ్యఅతిథులుగా హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌ఛార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఇందులో భాగంగా నిర్వహించిన కల్చరల్ ప్రోగ్రామ్స్ ఆకట్టుకున్నాయి. చిన్నారులు చేసిన నృత్యకళ ప్రదర్శనలు ఆహుతులను కట్టిపడేశాయి. ఈ సందర్భంగా డ్యాన్స్ మాస్టర్ వెంకట్ ఆధ్వర్యంలో చిన్నారులు చేసిన కాంతారా స్క్రిప్ట్ అబ్బుర పరిచింది. అదేవిధంగా చిన్నారులు చేసిన కరాటే స్టంట్స్ ఉద్వేగ భరితంగా కొనసాగాయి. వేడుకలకు ప్రత్యేక స్టేజీ ఏర్పాటు చేయడంతో పాటువీక్షించేందుకు 2 స్క్రీన్లు ఏర్పాటు చేశారు. తమ చిన్నారులతో ఫొటో దిగేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం చిన్నారులకు మెమెంటోలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో జెఏ ఐటిహెచ్ సీఈఓ బత్తినేని ప్రకాష్, పారిశ్రామికవేత్త బీమవరపు పుల్లారావు, సిపిఐ నాయకులు చెరుకుపల్లి భాస్కర్, ఒరుగంటి శేషగిరి, దండి రంగారావు, వెంపటి సురేందర్, కాంగ్రెస్ నాయకులు వెంపటి రవి, భూక్యా సురేష్ నాయక్, ఎన్‌పి చారి, మేనేజ్‌మెంట్ అండ్ ప్రిన్సిపాల్ ఎం.ఉమా ప్రదీప్ రెడ్డి, కరస్పాండెంట్ పి.దుర్గా ప్రభాకర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులు ఎన్నికల నియమావళికి అనుగుణంగా వ్యవహరించాలి : అదనపు కలెక్టర్

ఖమ్మం, మార్చి21, ప్రభాతవార్త:-

లోక్‌సభ సాధారణ ఎన్నికల నేపధ్యంలో ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులు ఎన్నికల నియమావళికి అనుగుణంగా వ్యవహరించాలని అదనపు కలెక్టర్.డి.మధుసూదన్ నాయక్ అన్నారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ప్రింటింగ్ ప్రెస్, పెట్రోల్‌బంక్, గోల్డ్‌షాపుల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్‌సభ,సాధారణ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ యజమానులు ప్రజా ప్రతినిధ్య చట్టం ప్రకారం ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు లోబడి రాజకీయ పార్టీల ప్రచార సామాగ్రి ముద్రణ పనులు చేయాలని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ తేది సమీపిస్తున్నందున వివిధ రాజకీయ పార్టీలు తమ పార్టీల ప్రచార సామాగ్రి ముద్రణకు ప్రింటింగ్ ప్రెస్‌లకు వస్తారని అయితే అనుమతి పొందిన వాటిని మాత్రమే ముద్రించాలని ఆయన అన్నారు. పార్టీలు తాము ప్రచురించవలసిన వివరాలకు సంబంధించిన అంశాలను నిర్ణీత ప్రొఫార్మాలలో సమర్పించాలని అట్టి వాటిని పరిశీలించి అనుమతించడంగాని, తిరస్కరించడం గాని జరుగుతుందని తెలిపారు.పోస్టర్లు గాని కరపత్రాలు గాని ఇతర ఎన్నికల ప్రచార సామాగ్రి ముద్రించుటకు ముందుగా ఇద్దరు వ్యక్తులు తనకు పబ్లిషర్ తెలిసినట్లుగా ధృవీకరిస్తూ ఇచ్చిన డిక్లరేషన్ కాపీ రెండు పత్రాలను పబ్లిషర్ నుండి పొందిన తరువాతనే సదరు ప్రింటరు ముద్రణకు చర్యలు చేపట్టాలని అన్నారు.

ప్రింటింగ్ ప్రెస్ యజమానులు ప్రచురించే ప్రచార సామాగ్రిపై ప్రింటింగ్ ప్రెస్ పేరు, చిరునామా, సెల్‌నెంబర్ ప్రచురణ ప్రతుల సంఖ్య, ప్రచురించే అభ్యర్థి పేరు, చిరునామా వివరాలు తప్పనిసరిగా ముద్రించాలని తెలిపారు.అదే విధంగా పెట్రోల్‌బంక్, గోల్డ్‌షాపుల నిర్వాహకులు రోజువారి లావాదేవిల వివరాలు, డబ్బు లావాదేవిలు జరిపే వారి వివరాలు తెలియజేసి వాటికి సంబంధించిన విక్రయాలు నగదుకు సంబంధించి వివరాలు తెలియాలని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా సహకార శాఖ అధికారి మురళీధర్‌రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్‌కుమార్, ప్రింటింగ్ ప్రెస్, పెట్రోల్‌బంక్, గోల్డ్‌షాపుల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి బ్రిడ్జిపై నుంచి దూకి వ్యక్తి ఆత్మహత్య

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలోని గోదావరి నది వంతెనపై నుంచి ఓ వ్యక్తి కిందకు దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఇది. ఇందుకు సంబంధించిన భద్రాచలం పట్టణ ఎస్సై విజయలక్ష్మి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి .. పాల్వంచ పట్టణంలోని వనమా కాలనీకు చెందిన తంగేళ్ళ శేషం రాజు(45) గురువారం భద్రాచలం వద్దకు చేరుకుని అకస్మాత్తుగా అతను బ్రిడ్జిపై నుంచి కిందకు దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. విషయం తెలుసుకుని సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించగా అప్పటికే ఆ వ్యక్తి మృతిచెందినట్లు ఎస్సై





వెల్లడించారు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుర్లు ఉన్నారని తెలిపారు. తరుచూ ఆర్థిక ఇబ్బందులతో మానసికంగా బాధపడుతుంటాడని, మృతికి గల కారణం ఆర్థిక ఇబ్బందులేనని మృతుడి భార్య ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై తెలిపారు. జరిగిన సంఘటనలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

## నేరాలు-దారుణాలు



## పొన్నగంటికి నివాళులు అర్పించిన మంత్రి తుమ్మల



*దమ్మపేట, మార్చి 21 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని నాగుపల్లి గ్రామానికి చెందిన పొన్నగంటి సత్యనారాయణ గురువారం మరణించారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాగుపల్లి చేరుకొని పొన్నగంటి భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట కాసాని నాగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కేశప్పగూడెంలో సామూహిక సీమంతాలు

*అశ్వారావుపేట అర్బన్, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని కేశప్పగూడెం గ్రామంలో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా సామూహిక సీమంతాల వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ వేల్పుల విజేత హాజరయ్యారు. గర్భిణీలను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. చిరుధాన్యాలు, సాంప్రదాయ ఆహార పదార్థాలతో



ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు.



పోషకాహార ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ రోజారాణి, సూపర్‌వైజర్‌లు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లక్కీడ్రా విజేతలు వీరే



*అశ్వారావుపేట రూరల్, మార్చి 21 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని వినాయకపురం గ్రామంలో నూతనంగా నిర్మించబడిన రామాలయ ప్రతిష్ఠా వేడుకలను పురష్కరించుకొని సేకరించిన విరాళాలకు సంబంధించి లక్కీ డ్రా నిర్వహించారు. ఈ లక్కీ డ్రాను గురువారం ఆలయ వద్ద ఆలయ కమిటీ సభ్యులు, ప్రజల సమక్షంలో తీశారు. కాగా మొదటి బహుమతి బైక్‌ను జగదాబి రాజు, ద్వితియ బహుమతి ఎల్‌ఇడి టివిని పురేటి చిలకారావు, తృతీయ బహుమతి గ్రైండర్‌ను శ్రీరాముల ఓంకార్ గెలుచుకున్నారు.

# పండితాపురంలో వైభవంగా ఊరేగింపు

## ఆకట్టుకున్న కోలాట ప్రదర్శన

*కామేపల్లి, మార్చి 21 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి వారి మహోత్సవ వేడుకలలో భాగంగా ఊరేగింపు కార్యక్రమాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. కొండాయిగూడెం, కొమ్మినేపల్లి, పండితాపురం గ్రామ భక్త బృందం సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్దలతో గ్రామ పురవీధుల్లో మేళ్ళతాళాలతో, డప్పు వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ భక్తులు, యువజనులు ప్రదర్శించిన కోలాట ప్రదర్శనలు, సాంప్రదాయ నృత్యాలు అందరినీ అలరించాయి. ఊరేగింపుతో గ్రామంలో కోలాహలంతో పాటు పండుగ



వాతావరణం, అధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. తొలుత స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సింగరేణి రూరల్ సీఐ బి.తిరుపతిరెడ్డి, స్దానిక ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ సారథ్యంలో పోలీసులు విస్తృత బందోబస్తు నిర్వహించారు. ప్రశాంతంగా విజయవంతంగా నిర్వహించిన ఈ ఊరేగింపు కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు



యాదవ్, బానోత్ నర్సింహానాయక్, మేకల మల్లిఖార్జున్, మేకపోతుల మహేష్, బండి ఉపేందర్, భూక్యా నాగేంద్రబాబు నాయక్, పాటిబండ్ల ప్రసాద్, చల్ల మల్లయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు, బి.అనురాధ, వేణు, ముత్తయ్య, మహేష్, సాయి, శేఖర్, లక్ష్మీనారాయణ, జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి

### తల్లిదండ్రుల ఆధ్వర్యంలో యువకులకు కౌన్సెలింగ్



*అశ్వారావుపేట రూరల్, మార్చి 21 ప్రభాతవార్త:*

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ శ్రీరాముల శ్రీను పేర్కొన్నారు. పోలీస్ శాఖ నిర్వహించిన తనిఖీల్లో కోడిపందాలు, పేకాట ఆడుతూ పట్టుబడిన యువకులకు ఎస్ఐ శ్రీను స్థానిక పోలీస్ స్టేషన్‌లో తల్లిదండ్రుల ఆధ్వర్యంలో కౌన్సిలింగ ఇచ్చారు. యువత జూదాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని వీటికి దూరంగా ఉండాలని అన్నారు. అనంతరం వారిని తహశీల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేసి స్వంత పూచీకత్తుపై విడుదల చేశారు.

## అంతర్జాతీయ కవితా దినోత్సవంలో కొత్తపల్లి కృష్ణారావుకు పురస్కారం ప్రదానం



*కామేపల్లి, మార్చి 21 ప్రభాతవార్త :*

అంతర్జాతీయ కవితా దినోత్సవం గుంటూరులో ఎస్‌హెచ్‌వో మీటింగ్ హాల్‌లో డాక్టర్ పట్టాభి కళాపీఠం, శ్రీరామ సుబ్బయ్య పౌండేషన్ సంయుక్త నిర్వహణలో జాతీయ స్దాయిలో కవి సమ్మేళనం నిర్వహించారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 104 ఎఫ్‌డిహెచ్‌ఎస్ ఫార్మసిస్టుగా విధులు నిర్వహిస్తున్న కవి, మిమిక్రీ కళాకారుడు, గాయకుడు కొత్తపల్లి కృష్ణారావు వ్రాసిన తెలుగు తల్లి కన్నీరు తుడుద్దాం రండి అన్న కవితకు పురస్కారం గురువారం అందుకున్నారు. కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్లు తూములూరి రాజేంద్ర ప్రసాద్, డాక్టర్లు పొత్తూరి సుబ్బారావు, ప్రముఖ జర్నలిస్టు, సామాజిక వేత్త బండికల్లు జమదగ్ని చేతుల మీదుగా సన్మానం చేశారు. డాక్టర్లు నెల్లూరి చందన, జి.శిరీష, సిహెచ్‌వో సుధారాణి, పిహెచ్‌ఎన్ బి.కళావతి, స్టాప్ నర్స్ పుష్పలత, దీనాకుమారి, ఫార్మాసిస్ట్ ఎండీ, సిరాజ్, సూపర్‌వైజర్ ఎం.రాజు కృష్ణారావును అభినందించారు.

## గోవింద్రాల గిరిజన మత్స్యకారుల సహకార సంఘం అధ్యక్షులుగా లకావత్ రాందాస్

*కామేపల్లి, మార్చి 21 ప్రభాతవార్త :*



కామేపల్లి మండలం గోవింద్రాల గిరిజన మత్స్యకారుల సహకార సంఘం పాలకవర్గం ఎన్నిక గురువారం స్దానిక గ్రామ పంచాయితీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ ఎన్నికలో 43మంది సభ్యులు పాల్గొని పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి వరుణ్‌కుమార్ ఎన్నికల ప్రక్రియను నిర్వహించి అనంతరం ఏకగ్రీవమైనట్లు అధికారికంగా ప్రకటించారు. అధ్యక్షులుగా లకావత్ రాందాస్, డైరెక్టర్లుగా లకావత్ లక్పతి, లకావత్ సుఖ్యానాయక్, లకావత్ కిషన్ హట్కర్ కిషన్, ఆలోత్ ప్రేమ్‌కుమార్, హట్కర్ రాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులతో పాటు కామేపల్లి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్‌కుమార్, ఎస్‌కె ఫత్తే మహమ్మద్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, సొసైటీ డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు. నూతన పాలకవర్గాన్ని అభినందించారు. సంఘ అభివృద్ధికి, సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతన అధ్యక్షులు రాందాస్, ఉపాధ్యక్షులు రాంచందర్, కార్యదర్శి బావ్‌సింగ్ స్పష్టం చేశారు. తమ కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అందరి సహకారం కృషి వల్లనే లక్ష్యం సిద్ధిస్తుందన్నారు.

## బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా సతీష్ కుమార్

*అశ్వారావుపేట అర్బన్, మార్చి 21 ప్రభాతవార్త:*





అశ్వారావుపేటకు చెందిన న్యాయవాది మారం సతీష్ కుమార దమ్మపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెం ట్‌గా నియామకం కాబడ్డారు. ఆయనతో పాటు అశ్వారావుపేటకు చెందిన ముప్పిడి శ్యామ్ సుధాకర్ వైస్ ప్రెసిడెంట్‌గా, సెక్రటరీగా లక్కిని నరేంద్రబాబు, లైబ్రరీసెక్రటరీగాతుమ్మారాంబాబునియామకం కాబడ్డారు.




## భగత్‌సింగ్ ఆశయ సాధన కోసం పోరాడుదాం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



నరేంద్రమోడీ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ, సామ్రాజ్యవాద దోపిడిని వ్యతిరేకిస్తూ భగత్‌సింగ్ ఆశయాల కోసం పోరాడుదామని సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ బూర్గంపహాడ్, పాల్వంచ సబ్ కార్యదర్శి జక్కుల రాంబాబు, భద్రాచలం డివిజన్ నాయకులు వై.ఎస్.రెడ్డి, పీ.వై.ఎల్ జిల్లా నాయకులు బర్ల రామకృష్ణ పిలుపునిచ్చారు. బూర్గంపహాడ్ మండలం సారపాకలోని తాళ్ళగొమ్మూరు, బస్టాండ్ సెంటర్‌లో జరిగిన పోస్టర్ ఆవిష్కరణ చేశారు. నేటి యువత కూడా మలిదశ పోరాటాల వైపు చూడాలని, విద్యార్థులు భగత్‌సింగ్, రాజగురు సుఖదేవ్ ఆశయాలతో పోరాడాలని ఈ నెల 23న గ్రామగ్రామాన వర్ధంతి సభలను జరపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ పీవైఎల్ నాయకులు శశాంక, తుక్కాని లక్ష్మన్, ప్రశాంత్, మహేష్, శ్రీనివాస్, దుర్గారావు, రాజారావు, రాము, శాంతి, కమల, పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సెంటర్‌లలో పోషణ పక్వాడ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండలంలోని ఇరవెండి గ్రామపంచాయతీలో ఇరవెండి వన్ సెంటర్, ఇరవెండి కొత్తూరు, ఇరవెండివై కొత్తూరు అంగన్‌వాడీ సెంటర్‌లు అన్ని కలిసి పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు తల్లులకు, పిల్లలకు, వారు తినే ఆహారం ఆరోగ్యవంతంగా ఉండాలని, పోషక విలువలు గల ఆహార పదార్థాలు తీసుకోవాలని, గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సక్కుభాయి, ఎంపీపీఎస్ స్కూల్ హెచ్‌ఎం స్వామి, మమత, ఎన్జీవో జరీనా, హరిప్రియ, నిహారిక అంగన్‌వాడీ టీచర్స్ రూపావతి, పుణ్యవతి, లలిత పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీతకు అభినందన

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, సింగరేణి కాలరీస్ సౌజన్యంతో అభ్యుదయ కళా సేవా సమితి నిర్వహించిన తెలంగాణ బాలోత్సవ్ 6-2024 రాష్ట్ర స్థాయి అంతర పాఠశాలల సాంస్కృతిక ఉత్సవాలలో భద్రాచలం పట్టణంలోని శ్రీవిద్యా పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థిని బీ.గీతిక ప్రతిభ చూపించింది. రాష్ట్ర స్థాయిలో గెలుపొందింది. ఈ సందర్భంగా శ్రీవిద్య పాఠశాల యాజమాన్యం గీతికను అభినందించి షీల్డ్, సర్టిఫికేట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ ప్రెసిడెంట్ మద్దెల శివకుమార్, కన్వీనర్ అందెల ఆనందరావు, రాష్ట్ర జనరల్ సెక్రటరి అల్లి శంకర్, రాష్ట్ర ఆర్గనైజర్ స్టీవెన్ లారెన్స్, ప్రిన్సిపల్ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.



## ఐటీసీ వారి సహకారంతో రోగులకు వీల్ చైర్‌ల పంపిణీ

భద్రాచలం కల్చరల్,ప్రభాతవార్త:



భద్రాచలం మహిళా సమితి ఐటీసీ పిఎస్పిడి వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా వైద్యశాలలోని రోగుల సౌకర్యార్థం వీల్ చైర్‌లను గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమితి వైస్ ప్రెసిడెంట్ సెక్రటరీ ప్రతిభ అద్వైజర్లు అంజు తమక్, లక్ష్మీ రాంబాబు, ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటెంట్ డాక్టర్ రామకృష్ణ, నర్సింగ్ సూపరెండెంట్ భవాని, నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన గ్రీన్‌భద్రాద్రి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలో గురువారం ప్రపంచ అటవీ దినోత్సవంను పురస్కరించుకుని గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో అభయాంజనేయస్వామి పార్క్ నందు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గ్రీన్ భద్రాద్రి సభ్యులు మాట్లాడుతూ .. ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని, మొక్కలను మనం కాపాడితేనే అవి మనల్ని రక్షిస్తాయని తెలియజేశారు. గ్రీన్ భద్రాద్రి అధ్యక్షుడు బెల్లంకొండ రాంబాబు, కోశాధికారి విష్ణు, ములకల సుబ్రహ్మణ్యం, గౌరవ అధ్యక్షుడు గోళ్ళ భూపతిరావు కామిశెట్టి కృష్ణార్జునరావు, డా.కృష్ణప్రసాద్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదత్తశేషసాయిబాబా వారి మందిరంలో ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



గ్రామంలో వెలసి ఉన్న శ్రీదత్తశేషసాయిబాబా మందిరంలో గురువారం సాయిబాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం ఉదయం బాబా వారికి కాగడ హారతి, విశేష పంచామృతాభిషేకాలు, మధ్యాహ్న హారతి, తదితర కార్యక్రమాలను నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు బాబా వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధ్యక్షుడు వీ.టీ.వీ .రమణారావు, ఆలయ కమిటీ సభ్యులు కెల్లా శేఖర్, కెల్లా శ్రీరాములు, బైరెడ్డి జయవెంకటరమణ, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## రెండు మట్టి ట్రాక్టర్లు పట్టివేత

### -రూ.10వేల ఫైన్

చర్ల ప్రభాతవార్త:

చర్ల మండలంలోని రాజీవ్ నగర్ కాలనీ చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు చేస్తున్న రెండు ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులు పట్టుకోని ఒక్కో ట్రాక్టర్‌కి రూ.5వేలు ఫైన్ వేశారు. అనుమతులు లేకుండా అక్రమంగా గ్రావెల్ మట్టి తవ్వకాలు జరిపితే కేసు నమోదు చేస్తామని తహసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు.

## సాధారణ కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలి

### -దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న సామాన్య కార్యకర్తలకు కూడా నామినేటెడ్ పదవులు ఇవ్వడానికి కాంగ్రెస్ అధిష్ఠానం దరఖాస్తులను ఆహ్వానించాలని దుమ్ముగూడెం మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి విజ్ఞప్తి చేశారు. పార్టీలు మారకుండా ఎన్నో సంవత్సరాలుగా పార్టీ కోసం పనిచేసిన వారికి గతంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ పదవులకు పోటీ చేసి ఆర్థికంగా నష్టపోయిన వారికి, గతంలో నామినేటెడ్ పోస్టులు పొందని వారికి పదవులు ఇవ్వాలని, పదువులు ఇస్తే ఎటువంటి ఇబ్బంది ఉండదని, గుట్టు చప్పుడు కాకుండా పార్టీ సభ్యత్వం లేని, మూడు నాలుగు పార్టీలు మారిన వారికి కాంగ్రెస్‌కు చెందిన ఎటువంటి కార్యక్రమాలు చేపట్టని వాళ్ళకు, ఆర్థిక నేరగాళ్ళకు నామినేటెడ్ పోస్టులు ఇస్తే కాంగ్రెస్ పార్టీ మనుగడనే ప్రమాదంలోకి వెళ్ళే అవకాశం ఉందని ఆయన అధిష్ఠానానికి విజ్ఞప్తి చేశారు. కొంతమంది కాంగ్రెస్ పార్టీ గురించి అవాకులు, చవాకులు మాట్లాడిన వారు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏదో ఆశించి పార్టీలోకి వస్తున్నారని, ఇది అధిష్ఠానం గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## హోమియోపతి వైద్యంపై అవగాహన

### -హోమియోపతి వైద్యప్రాముఖ్యతను వివరించిన డా.జీ.రాజేష్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



హోమియోపతి వైద్యచికిత్స ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని హోమియోపతి వైద్య చికిత్సలు వాటి ప్రాముఖ్యత గురించి, హోమియోపతి వైద్యుడు డా.జీ.రాజేష్‌బాబు ప్రజలకు వివరించారు. దుమ్ముగూడెం మండలం పరిధిలోని చిన్నబెల్లి గ్రామంలో గురువారం ఉచిత హోమియోపతి వైద్యశిభిరం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి జీ.రాజేష్ ప్రజలతో మాట్లాడుతూ .. హోమియోపతి వైద్యచికిత్సల్లో అన్ని రోగాలకు ఉపయోగపడే మందులు ఉన్నాయని, ప్రజలు వాటిపై అవగాహన పెంచుకుని వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జ్వరం, ఒల్లునొప్పులు, దగ్గు, జలుబు ఉన్న రోగులను పరీక్షించి ఉచితంగా హోమియోపతి మందులను అందించారు. హోమియోపతి వైద్యప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎన్.వో మహబూబ్, ఆశాకార్యకర్తలు, వల్లమ్మ, వెంకటలక్ష్మి, అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## నూతన జాతీయ విద్యావిధానం రద్దుచేయాలి

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 21 ప్రభాతవార్త :

ప్రపంచ దేశాలు శాస్త్ర సాంకేతికత వైపు అడుగులు వేస్తూ ముందుకు వెళ్తుతుంటే నేటి మన దేశ పాలకులు అంధ విశ్వాసాల వైపు విద్యార్థులను తీసుకవెళ్తున్నారని, విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తూ విద్య కాషాయీకరణ, కార్పోరేటీకరణను ప్రోత్సహించే విధంగా వారి విధానాలు ఉన్నాయని ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎంఎఫ్ గోపీనాథ్ అన్నారు. గురువారం కేయూ వృక్షశాస్త్ర విభాగం సమావేశమందిరంలో నూతన జాతీయ విద్యావిధానం-2020ని రద్దుచేయాలని కేయూ విద్యార్థి నాయకులు కామగోని శ్రావణ్, మున్నా గణేష్, ఉప్పుల శివల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య వక్తగా విచ్చేసిన డాక్టర్ గోపినాథ్ మాట్లాడుతూ గత పదేళ్లుగా కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం విద్యా కాషాయీకరణ, కార్పోరేటీకరణ చేసే విధంగా తన అడుగులు వేస్తుందని, అలాగే మనువాద సిద్ధాంతాన్ని అమలు పర్చడంలో భాగంగా నూతన జాతీయ విద్యావిధానం 2020ని తీసుకవచ్చే ప్రయత్నం చేస్తుందని అన్నారు. విద్యార్థులు ప్రొఫెసర్లు బుద్ధిజీవులు, మేధావులు ఈ దేశాభివృద్ధి ఆకాంక్షించే ప్రతీ పౌరుడు అశాస్త్రీయతకు అంధ విశ్వాసాలకు అభూత కల్పనలకు కార్పోరేటీకరణకు, కర్మ సిద్ధాంతాలకు వేదిక కాబోతున్న నూతన జాతీయ విద్యావిధానాన్ని వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు. రిటైర్డ్ టీచర్స్ గోపాల్‌రెడ్డి, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడారు. సమావేశంలో యూనివర్శిటీ, ఆర్ట్స్ కళాశాల, కేడీసీ విద్యార్థులు, పాల్గొన్నారు.

# సెమీస్‌కు చేరిన భద్రాద్రి కొత్తగూడెం క్రికెట్ క్లబ్ (బీకేసీసీ) జట్టు

**- బ్యాటింగ్‌లో సత్తాచాటిన తనిష్క్, నిరంజన్- బౌలింగ్‌లో కూడా గట్టి పోటీ - కోచ్ నిరంజన్ వద్ద శిక్షణ పొందిన క్రీడాకారులు**

## - నేడే ఫైనల్స్

*కొత్తగూడెం స్పోర్ట్స్, - (ప్రభాతవార్త):*





ఇంటర్ స్కూల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఈనెల 19 నుంచి 22వ తేదీ వరకు హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నారు. టీ-25 క్రికెట్ ఎస్‌సీఏ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ టోర్నమెంట్ అండర్ 15 బాలురు ఆడుతున్నారు. అయితే గురువారం సెమీస్ జరుగగా, శుక్రవారం ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ప్రతీ జట్టు మూడు లీగ్ మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుందని, అందులో గెలిచిన వారు సెమీస్‌లో ఆడి సత్తా చాటిన జట్టు





ఫైనల్‌కు చేరుకుంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో భద్రాద్రి కొత్తగూడెం క్రికెట్ క్లబ్ (బీకేసీసీ) జట్టు సెమీస్‌కు చేరుకుంది. ముందుగా బ్యాటింగ్ చేసిన ఎస్‌సీఏ11 హైదరాబాద్ 48 స్కోర్ చేశారు. తర్వాత బ్యాటింగ్ చేసిన బీకేసీసీ అండర్ 14 జట్టు 3.5 ఓవర్లకే ఆటను ముగించి సత్తా చాటుకున్నాయి. ముందుగా బ్యాటింగ్ చేసిన నిరంజన్ 25 పరుగులు, తనిష్క్ 20 పరుగులు చేసి విజయం అందించారు. బీకేసీసీ జట్టులో కేవలం ఇద్దరు క్రీడాకారులే రెచ్చిపోయి పరుగులు చేశారు. వారిద్దరే జట్టుకు వెన్నుదన్నుగా నిలిచి ఆటను అవలీలగా గెలిచేలా ప్రతిభ కనవర్చారు. కొత్తగూడెంకు చెందిన తనిష్క్ స్థానిక శ్రీవిద్య స్కూల్‌లో చదువుతున్నాడు. బీకేసీసీలో బౌలర్లు సాయిసాకేత్ 3 వికెట్లు, నిరంజన్ 1 వికెట్, గణేష్ 1 వికెట్, రుత్విక్ రెడ్డి 2 వికెట్లు, రాం సాగర్ 2 వికెట్లు తీశారు. బౌలింగ్‌తో గట్టి పోటీ ఇచ్చిన జిల్లా జట్టు క్రీడాకారులు బ్యాటింగ్‌లో కూడా సరిసమానంగా నిలిచారు. అయితే 11 మంది క్రీడాకారుల జట్టులో ఒక బాలిక ఆడటం పట్ల పలువురు అభినందిస్తున్నారు. బౌలింగ్, ఫీల్డింగ్, బ్యాటింగ్‌లో మనోళ్ల సత్తా చాటుకున్నారు.

### - కోచ్ నిరంజన్ వద్ద శిక్షణ పొందిన క్రీడాకారులు

బీకేసీసీ కోచ్ నిరంజన్ వద్ద బీకేసీసీ జట్టు క్రీడాకారులు శిక్షణ పొందుతున్నారు. అయితే సుమారు 50 మందికి పైగా క్రీడాకారులకు కోచ్ నిరంజన్ ఉచితంగానే శిక్షణ అందిస్తున్నారు. అసలు ఎలాంటి లాభాపేక్షకు పోకుండా, తనకు వచ్చిన ఆటను, తాను నచ్చిన ఆటలో మెళకువలు ఎలా సాధించాలి, అవతలి జట్టు క్రీడాకారుల ఆటను పసిగట్టి ఎత్తుకు పైఎత్తు వేసి ఆటను ఎలా మనవైపు తిప్పుకోవాలి, అసలు ఎలా ఆడితే పరుగులు బాగా చేయవచ్చనే అంశాల్లో నిరంజన్ అందరికీ తర్ఫీదు ఇస్తున్నారు. అందుకే హైదరాబాద్‌లో జరిగిన క్రికెట్ పోటీల్లో జట్టుకు చెందిన ఇద్దరు క్రీడాకారులు తనిష్క్, నిరంజన్‌లు ఆటను గెలిపించుకున్నారు. అదే విధంగా కొత్తగూడెం శ్రీవిద్య పాఠశాలలో చదువుతున్న ఆరో తరగతి విద్యార్థిని అక్షిత బీకేసీసీ బీ టీమ్‌లో ఆడింది.

# విజేతలకు బహుమతుల ప్రదానం

*చింతకాని, మార్చి 21, (ప్రభాతవార్త)*

బ్లాక్ లెవల్ స్పోర్ట్సు మీట్‌లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసినట్టు ఖమ్మం నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి అన్వేష్ తెలిపారు. గురువారం మండల పరిధిలో నేరడ గ్రామంలో ఏర్పాటు చేసిన నాలుగు రకాల క్రీడలను ఓటుపై అవగాహన బ్లాక్ లెవల్ స్పోర్ట్సు మీట్‌ను ఉద్దేశించి ఈ క్రీడలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ క్రీడలు నేరడ గ్రామ పంచాయతీ హైస్కూల్ గ్రౌండ్‌లో నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. ఈ బ్లాక్ లెవల్ స్పోర్ట్సు మీట్‌లో నాలుగు రకాల క్రీడలు కబడ్డీ, వాలీబాల్, షెటిల్, టగ్‌ఆఫ్ వార్ నిర్వహించడం జరిగిందన్నారు. అకౌంట్స్ ప్రోగ్రాం అధికారి కమరతవ్వు భానుచందర్ సూచనల మేరక ప్రజ్వల యువజన సంఘం వారు విజేతలకు మెమొంటోలు, సర్టిఫికెట్లు





అందజేశారు. ప్రజ్వల యువజన సంఘం అధ్యక్షులు చింతమాల పాపయ్య, సుల్తాన్ చేతుల మీదుగా అందజేశారు. అంతేకాకుండా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, చేసుకున్న నరపతి ఒక్కరూ ఓటును సద్వినియోగం చేసుకోవాలని, ఓటు విలువ ప్రాధాన్యత వివరించారు. ఓటరు గురించి బ్రోచర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వలన యువజన సంఘం అధ్యక్షులు చితమాల పాపయ్య, నేతాజీ సంఘం సభ్యులు పిటి సుల్తాన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైభవంగా గోటి తలంబ్రాలు శోభాయాత్ర



*జూలూరుపాడు, మార్చి 21 - (ప్రభాతవార్త):*

మండలంలో గురువారం రాత్రి భక్తులు గోటి తలం బ్రాలతో శోభాయాత్ర అఖండ దీపాలతోనగర సంకీర్తన వైభవంగా నిర్వహించారు. త్వరలో జరగనున్న సీతారాముల కల్యాణాన్ని పురస్కరించుకొని భద్రాచలం దేవస్థానం నుంచి వచ్చిన వడ్లను గోటితో వలిచి తలంబ్రాలుగా గత నెల రోజులుగా భక్తులు తయారు చేస్తున్నారు. తయారు చేసిన తలంబ్రాలతో ఈరోజు శోభాయాత్ర జూలూరుపాడు సీతారామచంద్ర స్వామి దేవాలయం నుంచి ప్రారంభమైన శోభాయాత్ర ప్రధాన వీధుల మీదుగా పాపకొల్లు రోడ్డు బస్టాండ్ సెంటర్, గుండెపుడి క్రాస్‌రోడ్ మీదుగా కొనసాగి దేవాలయానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రేగళ్ల గ్రామాన్ని సందర్శించిన పిడి

*అశ్వారావుపేట అర్బన్, మార్చి 21 (ప్రభాతవార్త):*

మండల పరిధిలోని మారుమూల అటవీ ప్రాంతంలో గల రేగళ్ల గ్రామాన్ని ఐసిడిఎస్ ప్రాజెక్టు పిడి వేల్పుల జ్యోతి గురువారం సందర్శించారు. సరైన మార్గం లేని ఆ గ్రామానికి ఆమె కాలినడకన ఐసిడిఎస్ బృందంతో కలిసి వెళ్ళారు. అక్కడ గొత్తికోయల జీవన పరిస్థితులు, ఆచార అలవాట్లు పరిశీలించారు. ఆ గ్రామంలో ఎంత మంది చిన్నారులు ఉన్నది ఆరా తీశారు. అనంతరం స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు



కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ నేడు రేగళ్ళ గ్రామాన్ని సందర్శించడం జరిగిందని ఆ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వానికి సిఫార్సు చేయనున్నట్లు తెలిపారు. గ్రామంలో చిన్నారులకు పోషకాహారం అందడం వలన మంచి ఫలితాలు వస్తాయని ఆ దిశగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ రోజారాణి, సూపర్‌వైజర్‌లు పాల్గొన్నారు.




**మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ**

## కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి



*మధిరరూరల్, మార్చి 21, (ప్రభాతవార్త):*

ప్రతి ఒక్క విద్యార్థి కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఏఎల్ఎన్ శాస్త్రీ సూచించారు. ఎంఎస్ ఆఫీసు, టూల్స్ ప్రోగ్రాంపై 20రోజులపాటు విద్యార్థులకు శిక్షణనిచ్చారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లను గురువారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక సమాజంలో కంప్యూటర్‌పై ప్రతి ఒక్కరూ పట్టు సాధించాలని పేర్కొన్నారు. రిటైర్డ్ ఎంపీడీవో మాధవరావు నాగేశ్వరరావు మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి ఇప్పటివరకు తీసుకున్న కార్యక్రమాలు వివరించారు. పూర్వవిద్యార్థిగా కళాశాలకు మున్ముందు ఎంతో చేయూతనందించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కె.రవి, అధ్యాపకులు జి.అరుణ, డాక్టర్ పి.సుజాత, డాక్టర్ వీరన్న, ఎం.శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వృత్తిపట్ల నిబద్ధత, ప్రజల పట్ల ప్రేమ కలిగి ఉండటమే బొల్లేపల్లికి నిజమైన నివాళి





*కొత్తగూడెం లీగల్, మార్చి 21 - (ప్రభాతవార్త):*

వృత్తిపట్ల నిబద్ధత, నిజాయితీ, అంకితభావం ప్రజల పట్ల ప్రేమ, శ్రామికుల పట్ల ఔదార్యం కలిగి ఉండటమే ప్రముఖ న్యాయవాది బొల్లేపల్లి లక్ష్మీనారాయణకు నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని వక్తలు అన్నారు. కొత్తగూడెంలో ప్రముఖ న్యాయవాది బొల్లేపల్లి లక్ష్మీనారాయణ 92 సంవత్సరాల వయస్సులో 2024 మార్చి 7వ తేదీన మృతి చెందిన విషయం పాఠకులకు విదితమే. ఆయన జీవిత విశేషాలను సంస్మరిస్తూ గురువారం కొత్తగూడెం క్లబ్‌లో ఆలిండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సంస్మరణ సభ జరిగింది. ఐలూ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్‌కుమార్ మక్కడ్ అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్‌వసంత్ ప్రసంగిస్తూ ... న్యాయమూర్తులను సైతం బొల్లేపల్లి మార్గదర్శనం చేసేవారని కొనియాడారు. ఐలూ రాష్ట్ర అధ్యక్షుడు కొల్లి సత్యనారాయణ, కోనేరు సత్యనారాయణ, ఎంవీ ప్రసాదరావు, కిషన్‌రావు, వెంకటరత్నం, పలివెల సాంబశివరావు, పుల్లయ్య, రమణారెడ్డి, జీవీకే మనోహర్‌రావు, ఉదయభాస్కర్‌రావులు పాల్గొన్నారు.



## రక్తదానం చేసిన సతీష్

జూలూరుపాడు, మార్చి 21 - ప్రభాతవార్త:



సీపీఐ సీనియర్ నాయకుడు చింతా స్వరాజ్‌రావు కాలికి ఆపరేషన్ చేయించిన తర్వాత అనారోగ్యంతో రక్తం తక్కువ కావడం వల్ల చల్లగుండ్ల సతీష్ వెంటనే స్పందించి ఓ పాజిటివ్ రక్తాన్ని వెంటనే దానం చేశారు. స్వరాజ్‌రావుకు ధైర్యం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ యువ నాయకుడు సతీష్ మాట్లాడుతూ... మొదటిసారి రక్తం ఇవ్వడం, అది ఒక స్వరాజ్‌రావు లాంటి పెద్ద మనిషికి ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

## గ్యాస్ వినియోగంపై విద్యార్థులకు అవగాహన





కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 21 - ప్రభాతవార్త:

శ్రీలక్ష్మీ భారత్ గ్యాస్ పెనగడప ఆధ్వర్యంలో బాబూక్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గ్యాస్ వినియోగంపైన నిర్వాహకులు లక్ష్మీ రమ్య, అన్వేష్ గుప్తాలు విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. గ్యాస్ వినియోగంలో సేఫ్టీ క్లినిక్ పేరుతో పర్యవేక్షణ చర్యలను గురించి విపులంగా వివరించారు. పాఠశాల ఇంచార్జి హెచ్‌ఎం షేక్ దస్తగిరి ముఖ్య అతిథిగా మాట్లాడుతూ... గ్యాస్ వాడకం ఎంతో మంచి సౌకర్యం అని, అలాగే అంత ప్రమాద కరమైనది, వంటింట్లో ఏమరుపాటుగా ఉంటే ప్రమాదాలు జరుగుతాయని అన్నారు. గ్యాస్ వినియోగంపైన తమ పాఠశాలను ఎంచుకొని విద్యార్థులకు అవగాహన కల్పించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇక్కడ తెలుసుకున్న విషయాలను ఇంటి వద్ద తమ తల్లిదండ్రులకు కూడా తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుపతి, విజయశ్రీ, జ్యోతి, శ్రీదేవి, పుష్పారాణి, ఉషారాణి, ఏసురత్నంలు పాల్గొన్నారు.

## యూఆర్ఎస్‌లో డీఈవో ఆకస్మిక తనిఖీ



కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 21 - ప్రభాతవార్త:

అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరచారి ఆకస్మిక తనిఖీ చేశారు. పాత కొత్తగూడెంలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేయడానికి వెళ్లిన ఆయన పక్కనే ఉన్న యూఆర్ఎస్‌ని తనిఖీ చేశారు. సిబ్బందితో మాట్లాడి యూఆర్ఎస్ నిర్వహణ గురించి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందజేయాలని ఆదేశించారు. యూఆర్ఎస్ నిర్వహణలో ఎటువంటి లోపాలు తలెత్తిన కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.


## స్కూల్ యూనిఫాంల స్టిచ్చింగ్ చార్జెస్ మంజూరు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 21 - ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు 2023-24 సంవత్సరానికి యూనిఫాంల స్టిచ్చింగ్ బిల్లులు మంజూరయ్యాయి. జిల్లా వ్యాప్తంగా సర్వశిక్షా అభియాన్ నుంచి 68,995 రెండు జతలకు గాను, ఒక్కో జతకి రూ.50 చొప్పున మొత్తం వంద రూపాయలకు 68,99,500 రూపాయలు గురువారం నాడు ఆయా హెచ్‌ఎంల బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యాయి. ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పథకం కింద 39 మంది విద్యార్థుల యూనిఫాంలకు స్టిచ్చింగ్ బిల్ రూ.30,900 ఆయా హెచ్‌ఎంల అకౌంట్లలో జమ అయ్యాయి. మొత్తం 72,004 మంది విద్యార్థులకు యూనిఫాం స్టిచింగ్ ఛార్జి రూ.72,00,400 ఆయా పాఠశాలల హెచ్‌ఎంల అకౌంట్లలో జమ అయినట్లు డీఈవో చెప్పారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను జిల్లా వ్యాప్తంగా 30,537 మంది బాలురు, 32,862 మంది బాలికలు మొత్తం కలిపి 63,399 మంది విద్యార్థులకు ఏకరూప దుస్తులు విద్యాశాఖాధికారులు ఉన్నతాధికారులకు నివేదికలు అందించారు. ఈ నెలాఖరు కల్లా టెస్కో ఆయా మండల హెడ్ క్వార్టర్లకు ఏకరూప దుస్తుల క్లాత్ చేరనుంది. పాఠశాలలు తిరిగి పునః ప్రారంభమయ్యే నాటికి విద్యార్థులకు ఏకరూప దుస్తులు ఇచ్చేందుకు విద్యాశాఖ చర్యలు చేపడుతుంది.

## ఐసీడీఎస్ సీడీపీవోగా రేవతి నియామకం

లక్ష్మీదేవిపల్లి, మార్చి 21 - ప్రభాతవార్త:



ఐసీడీఎస్ పాల్వంచ ప్రాజెక్టు నూతన సీడీపీవోగా రేవతి నియమితులయ్యారు. గతంలో ఇక్కడ పనిచేసిన సీడీపీవో కనకదుర్గను ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం ప్రాజెక్టు సీడీపీవోగా బదిలీ చేశారు. దీంతో ఆమె స్థానంలో బూర్గంపాడు సీడీపీవోగా ఉన్న రేవతి గురువారం బాధ్యతలు స్వీకరించారు. పసిపిల్లలకు పౌష్టికమైన ఆహారం అందించి వారి ఆలనా పాలనా చూసే బాధ్యత అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం ఒప్పుచెప్పిందని, అమ్మఒడి లాంటిదే అంగన్‌వాడీ బడి అని, అన్ని రకాలుగా ఆటపాటలతో చదువులు ఉంటాయని, వాటితో పాటు చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని అందిస్తామని అన్నారు.

## గిరిజన సంక్షేమ కళాశాలలో అటవీ దినోత్సవం



కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 21 - ప్రభాతవార్త:

తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల (బాలుర)లో ప్రపంచ అటవీ దినోత్సవాన్ని నిర్వహించారు. కళాశాల విద్యార్థులు మిట్టగూడెం నుంచి కళ్యాణపురం వరకు ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు ప్రస్తుతం అడవుల స్థితిని తెలుపుతూ అడవుల ప్రాముఖ్యతను, ప్రయోజనాలను "పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు" పర్యావరణ రక్షణ మన బాధ్యత అని విద్యార్థులు నినాదాలు చేశారు. అడవుల విశిష్టతను గ్రామ ప్రజలకు తెలియజేశారు. ర్యాలీ అనంతరం కళాశాల ప్రాంగణంలో చెట్లు నాటడం, చెట్లు పెంపకంపై అవగాహన కల్పిస్తూ ప్రిన్సిపాల్ స్వప్నకుమారి, బోటనీ విభాగం అధ్యాపకులు, సిబ్బంది, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## డైరీని ఆవిష్కరించిన డీఎంహెచ్‌వో



కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 21 - ప్రభాతవార్త:

తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర డైరీని డీఎంహెచ్‌వో డాక్టర్ శిరీష చేతుల మీదుగా గురువారం ఆవిష్కరించారు. ఐడీవోసీలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో బంజారా ఎంప్లాయిస్ సమక్షంలో ఈ డైరీ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో టీబీఈఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు సోమ్లా నాయక్, కార్యదర్శి రమేష్‌బాబు, కారనయవర్గ సభ్యులు, ఫార్మాసిస్టు రాంచందర్, అజయ్, అమ్మని, సావిత్రి, ఏవో మోహన్‌లు పాల్గొన్నారు.

## క్షయవ్యాధిపై అవగాహన సదస్సు



కొత్తగూడెం, మార్చి 21 - ప్రభాతవార్త:

కొత్తగూడెం జిల్లా గవర్నమెంట్ హాస్పిటల్ మీటింగ్ హాల్‌లో సూపరింటెండెంట్ అధ్యక్షతన క్షయవ్యాధిపై అవగాహన నిర్వహించారు. డీటీసీవో డాక్టర్ శ్రీనివాస్ క్షయవ్యాధి లక్షణాలు, రెండు వారాల నుంచి దగ్గు జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, దగ్గినప్పుడు తేమడలో రక్తం పడటం లాంటివి ఉంటే క్షయవ్యాధి నిర్ధారణ పరీక్షా కేంద్రానికి వెళ్లి తేమడ పరీక్ష, ఎక్స్‌రే పరీక్ష ద్వారా క్షయవ్యాధి నిర్ధారణ అయితే క్రమం తప్పకుండా ఆరు నెలలు మందులు మింగితే క్షయవ్యాధి పూర్తిగా నయం చేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు, నర్సింగ్ ఆఫీసర్లు, ఎన్‌టీఈయూ స్టాఫ్ పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## ఐఎన్‌టీయూసీ జనక్ ప్రసాద్‌కు అభినందనలు తెలిపిన ఏరియా నాయకులు



కొత్తగూడెం, మార్చి 21 - ప్రభాతవార్త:

రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజర్ బోర్డు కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్‌ను ఏరియా టీబీజీకేఎస్ నాయకులు మరానయద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, మణుగూరు ఉపాధ్యక్షుడు కృష్ణంరాజు, ఇల్లెందు ఏరియా ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు పాల్గొని పుష్పగుచ్ఛాలు అందించారు. కార్మిక లోకానికి ఎనలేని సేవ చేసినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం వారి సేవలను గుర్తించి వారికి ఈ పదవి ఇచ్చిందని, దీని ద్వారా రాష్ట్రంలో ఉన్న అన్ని పరిశ్రమల సంఘటిత, అసంఘటిత కార్మిక లోకానికి మేలు జరిగేలా జనక్‌ప్రసాద్ కృషి చేస్తారని అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, ధర్మపురి, వంగా లక్ష్మీపతిగౌడ్ పాల్గొన్నారు.

## బీజేపీ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కమిటీ సమావేశం



కొత్తగూడెం, మార్చి 21 - ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కమిటీ సమావేశం జిల్లా పార్టీ కార్యాలయంలో పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా పార్లమెంట్ క్లస్టర్ ఇంచార్జి మార్తినేని ధర్మారావు పాల్గొని ప్రసంగించారు. మరోసారి మోదీ సర్కార్ కావాలని అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటున్నారని, బూత్ అధ్యక్షులు మొదలుకొని ప్రతీ కార్యకర్త ప్రతీ నాయకుడు మీ గ్రామాల్లో పట్టణాల్లో గత పది సంవత్సరాలుగా మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, జరిగిన అభివృద్ధిని వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్, సత్యనారాయణ, కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, జల్లారపు శ్రీనివాసరావు, బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, తాటిపాముల ఐలయ్య, మడివి రవి పాల్గొన్నారు.

## అధిక ధర ముద్రించిన కంపెనీపై కేసు నమోదు

కొత్తగూడెం, మార్చి 21 - ప్రభాతవార్త:



అధిక ధర ముద్రించిన కంపెనీపై ఔషధ నియంత్రణ చట్టం 2013 కింద కేసు నమోదు చేశారు. పట్టణంలోని ఓ మెడికల్ ఏజెన్సీనసలో లభించిన డెక్సాలాబ్ ఇంజెక్షన్ అనే మందుపై రూ.29కి బదులు రూ.39 ముద్రించడం గమనించడం జరిగింది. కావును ఔషధ నియంత్రణ విభాగం ఉమ్మడి ఖమ్మం జిల్లా సహాయ సంచాలకులు ప్రసాద్, జిల్లా ఔషధ నియంత్రణాధికారి సంపత్‌కుమార్‌లు సంయుక్తంగా తనిఖీ చేసి ఆ మందు తయారీ దారులైన లాబోరేట్ ఫార్మాసూటికల్ కంపెనీపై ఔషధ ధరల నియంత్రణ చట్టం 2013 ప్రకారం క్రిమినల్ కేసు నమోదు చేయడం

## ఘనంగా అంబేద్కర్ కాంస్య విగ్రహ సాధన దీక్ష దినోత్సవవేడుకలు




**కొత్తగూడెం అర్బన్, మార్చి 21 - ప్రభాతవార్త:**
జిల్లా కేంద్రంలోని పోస్టాఫీస్ సెంటర్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం పెట్టి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సెంటర్‌గా నామకరణం చేయాలని గత పాలకపక్షాలు ఏకగ్రీవ తీర్మానం చేస్తే ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం స్వార్ధపూరితంగా గత పాలకపక్షాల జీవోను పక్కన పెట్టి అక్కడ అంబేద్కర్ విగ్రహం కాదు తెలంగాణ తల్లి విగ్రహం పెడతామని హుకుం జారీ చేసిన సందర్భంలో గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా, మా ఆత్మగౌరవానికి ప్రతీక అని సాధన కమిటీ సభ్యులు తెలిపారు. భారతదేశ నిర్మాత, ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఖచ్చితంగా అక్కడే నిర్మించేటట్లు పోరాడతామని ప్రతిజ్ఞ బూని ఎన్ని బెదిరింపులు వచ్చినా లెక్కచేయకుండా బహుజనుల ఆత్మగౌరవం కోసం మోదుగు జోగారావు, వేల్పుల నరసింహారావు, సిద్దెల రవి కలిసి అంబేద్కర్ విగ్రహ నిరాహార దీక్ష సాధన కమిటీగా ఏర్పడి పోస్టాఫీస్ సెంటర్‌లో నిరాహార దీక్షకు పదిమందిగా కూర్చున్న విగ్రహ సాధన కమిటీ సభ్యులకు మద్దతు తెలిపారు. ఈ పోరాటంలో భాగంగానే అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేసి నేటితో రెండు సంవత్సరాలు అయిన సందర్భంగా అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కారర్యక్రమంలో మోదుగు జోగారావు, వేల్పుల నరసింహారావు, సిద్దెల రవి, కాశిమళ్ల రమేష్, బిరియా, భీమ్‌రాజ్, పోతురాజు నాగరాజు, మిర్యాల కిరణ్, మందా దేవేందర్, కాకటి సందీప్, సిల్వరాజ్‌లు పాల్గొన్నారు.

## కళ్లు మూసుకున్న మున్సిపల్ అధికారులు...
### - వారి కనుసన్నల్లోనే అక్రమ భవన నిర్మాణాలు
### - అక్రమ నిర్మాణాలను అరికట్టని వైనం
### - అధికారుల తీరుపై ప్రజల ఆగ్రహం




**పాల్వంచ, మార్చి 21 - ప్రభాతవార్త:**
అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి... అసలు ఎలాంటి అనుమతులు లేకుండానే నిర్మాణాలు చేస్తున్నారు... అని ప్రజలు చెప్తున్నా... పత్రికల్లో కథనాలు వచ్చినా కానీ అధికారులు స్పందించడం లేదు... మున్సిపల్ అధికారులు కళ్లు మూసుకున్నాయా.? అంటూ ప్రజలు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలు అధికారుల కనుసన్నల్లోనే ఈనిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని, అందుకే అధికారులు అరికట్టడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. జిల్లా కలెక్టరేట్‌కు అతి చేరువలో నవభారత్‌లోని ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి ఎదురుగా ఈ నిర్మాణ పనులు జరుగుతున్నాయి... అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు... అంటూ 'వార్తా' పత్రికలో ఈ నెల 15వ తేదీన కథనం ప్రచురితమైనా కానీ అధికారుల్లో ఎలాంటి స్పందన లేదు. అసలు ఈ నిర్మాణంపై ఎలాంటి యాక్షన్ తీసుకోలేదు. దీన్ని బట్టే అర్థమవుతోందని అధికారులు ఎంతగా కుమ్మక్కయ్యారో అని పట్టణ వాసులు ఆరోపిస్తున్నారు.

అధికారుల అండదండలతోనే సదరు అక్రమార్కులు అనుమతులు లేకుండానే దర్జాగా నిర్మాణాలు సాగిస్తున్నారని, ఎక్కడైనా ఎవరైనా తమకు ఇల్లు లేదని, జాగ లేదని ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుంటామని నిరుపేదలు ప్రయత్నిస్తే వెంటనే అడ్డుకునే అధికారులు ప్రధాన రహదారి పక్కన ఇంత దర్జాగా అక్రమ నిర్మాణం జరుగుతున్నా కానీ ఎవరూ పట్టించుకోకపోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అనుమతులు లేకుండా, అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, ఇందుకు సహకరిస్తున్న అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని పాల్వంచ పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన

**పాల్వంచ అర్బన్, మార్చి 21 - ప్రభాతవార్త:**



మండలంలోని కేశవాపురం - జగన్నాథపనురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లి అమ్మవారికి గురువారం సువర్ణ పుష్పార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ఈవో సుదర్శన్ ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లు చేశారు. 108 సువర్ణ పుష్పాలతో అభిషేకాలు చేశారు. నివేదన తర్వాత ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ నెల 25వ తేదీన ఆలయంలో ఛండీహోమం నిర్వహించనుననట్లు చెప్పారు. పాల్గొనే భక్తులు తమ నమోదు చేసుకోవాలన్నారు.

## ఘనంగా గోటితలంబ్రాల ప్రదర్శన



**పాల్వంచ అర్బన్, మార్చి 21 - ప్రభాతవార్త:**
గత నెల రోజుల నుంచి బాపూజీనగర్‌లోని ఆంజనేయ స్వామి వారి గుడిలో సీతారామ సేవాదళ్ మహిళా భక్తులు గోటి తలంబ్రాలు వలిచారు. ఆ తలంబ్రాలు సుమారు ఒక నాలుగు కిలోలు అయోధ్యకు పంపించడం జరిగింది. ఇంకొక నాలుగు కిలోలు గురువారం ఊరేగింపుగా బాపూజీనగర్ నుంచి శాస్త్రీరోడ్‌లోని దశావతారములు గల సీతారామాలయంలో పూజ చేయించి మళ్లీ బాపూజీనగర్‌లోని ఆంజనేయస్వామి గుడికి తీసుకొని వెళ్లారు. రెండు రోజుల్లో భద్రాచలం శ్రీ సీతారామనవమి సందర్భంగా భద్రాచలంలోని శ్రీ సీతారాముల దేవాలయంలో వేద పండితులకు అప్పగిస్తారని అన్నారు. భక్తులు సూరమ్మ, చెన్నమ్మ, సరిత పాల్గొన్నారు.

## జగన్నాథపురంలో పోషణ్ పక్వాడ



**ములకలపల్లి, మార్చి 21 ప్రభాతవార్త :**
మండల పరిధిలోని జగన్నాథపురం అంగన్‌వాడీ-2 కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని గురువారం ఐసీడీఎస్ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలకు పోషక పదార్థాలపై అవగాహన కల్పించి పోషకవిలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని సూపర్‌వైజర్ ఆర్.నాగమణి సూచించారు. అనంతరం 8 మంది గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. చిన్నారులకు అన్నప్రాసనలు చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ ధనలక్ష్మి, సీహెచ్‌వో సంధ్య, ఏఎన్ఎం, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

## అవసరమైన గొడవలకు వెళ్లి సమస్యలను తెచ్చుకోవద్దు

**జూలూరుపాడు, మార్చి 21 - ప్రభాతవార్త:**
ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజలు అనవసరమైన గొడవలకు వెళ్లి సమస్యలను తెచ్చుకోవాలని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ సూచించారు. సమస్యాత్మక గ్రామాలను గుర్తించి అవగాహన నిర్వహిసునతన్న పోలీసులు గురువారం మండలంలోని సమస్యాత్మక గ్రామాల్లో ఒకటైన పాపకొల్లు నరగామంలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్ మాట్లాడుతూ... ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల ముందు కానీ ఎన్నికలు అయ్యేంత వరకు ఎలాంటి గొడవలకు వెల్లరాదని, ఏవైనా కార్యక్రమాలు నిర్వహించుకోవాలనుకుంటే అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ముఖ్యంగా యువకులు మారుతున్న కాలానికి అనుగుణంగా తమ ప్రవర్తన మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై జీవన్‌రాజ్, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## పాల్వంచ స్వర్గధామం నూతన కమిటీ ఏర్పాటు



**పాల్వంచ అర్బన్, మార్చి 21 - ప్రభాతవార్త:**
పాల్వంచలోని కేటీపీఎస్ పక్కన ఉన్న స్వర్గధామం నూతన కమిటీని ఏర్పాటు చేశారు. పాల్వంచలోని ఆర్జీ కాంప్లెక్స్‌లో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అధ్యక్షతన నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా కొత్వాల శ్రీనివాసరావు, గౌరవ సలహాదారులుగా రావూరి నాగేశ్వరరావు, అడుసుమలిలన సాయిబాబు, కాపర్తి వెంకటాచారీ, జాలె జానకీరెడినడ, దొడ్డా రవికుమార్, సాదం రామకృష్ణారావు, ఎర్రంశెట్టి ముత్తయ్య, అధ్యక్షులుగా సాయిని కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా కొండం వెంకన్న, ఇంటూరి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి బత్తుల వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శులుగా పొందూరి నరసింహారావు, శనగా రాంచందర్‌రావులతో పాటు ఇతర సభ్యులను ఎన్నుకున్నారు.

## టీఆర్‌వీకేఎస్ నాయకుడు మృతికి సంతాపం

**పాల్వంచ, మార్చి 21 - ప్రభాతవార్త:**



పాల్వంచ కేటీపీఎస్ 5,6 దశల్లో ఆర్టిజన్‌గా పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం జెన్కో అసిస్టెంట్ సెక్రటరీ టి.శేషంరాజు (45) మృతికి తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ చారుగుండ్ల రమేష్ గురువారం తీవ్ర సంతాపం, సానుభూతి తెలిపారు. పాల్వంచలోఇన వనమాకాలనీలో శేషంరాజు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంతాపం తెలిపిన వారిలో కే.రవికుమార్, తోట కోటేశ్వరరావు, ఆర్.శ్రీనివాస్, ముత్యాల రాంబాబు, సల్లం పరమేష్, కాలువ రవికుమార్ యాదవ్, సుభాని, దంచనాల రాంబాబు, మేదర రమేష్, పద్మాకర్‌రాజులు ఉన్నారు.

## పాల్వంచ నూతన డీఎస్పీని కలిసిన కొత్వాల



**పాల్వంచ క్రైం, మార్చి 21 - ప్రభాతవార్త:**
పాల్వంచ పోలీస్ నూతన డీఎస్పీగా బదిలీపై వచ్చిన ఆర్. సతీష్‌కుమార్‌ను ఉమ్మడి ఖమ్మం జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావుతో పాటు పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం పాల్వంచలోని డీఎస్పీ కార్యాలయంలో ఆయనను శాలువా బొకేలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలె జానకీరెడ్డి, పాల్వంచ మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు బత్తుల వెంకటేశ్వరరావు, పాబోలు నాగేశ్వరరావు, గాజుల సుధాకర్, నవభారత్ కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారుల కబ్జాకోర్లు





**నిద్రావస్థలో మునిసిపల్ అధికారులు**

**మా రోడ్డును మాకు ఇచ్చేవరకు పోరాడతాం**

**అక్రమ కట్టడాన్ని ఆపి కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి**

**గుట్టుచప్పుడుకాకుండా రాత్రి సమయంలో నిర్మాణ పనులు చేయిస్తున్న వైనం**

**పనులను అడ్డుకొని నిరసన తెలిపిన కాలనీవాసులు**

**మధిరరూరల్-ప్రభాతవార్త**

మధిర మునిసిపాలిటీలో పలు వార్డుల్లో రోడ్లను సైతం కబ్జా చేసి రియల్టర్లు బహుళ అంతస్థులు, షాపింగ్ కాంప్లెక్స్‌లు నిర్మిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. 13అడుగుల ఉండాల్సిన మునిసిపల్ రోడ్డును కొంతమేరకు కబ్జా చేసి ఇళ్ల నిర్మాణాలు, బహుళ అంతస్థులు, షాపింగ్ కాంప్లెక్స్‌లు నిర్మిస్తున్నా మునిసిపాలిటీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. మధిర మునిసిపాలిటీ 12వ వార్డులోని విజయవాడ రోడ్డులో మునిసిపాలిటీ రోడ్డును సైతం కబ్జా చేసి కొంతమంది రియల్టర్లు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. రియల్టర్లు గుట్టచప్పుడు కాకుండా రాత్రి సమయంలో లైట్లు ఏర్పాటుచేసి మరీ పనులు చేయిస్తుండటం విశేషం. 1992వ సంవత్సరం కంటే ముందే ఈ భూముల్లో కొంతమంది ఇళ్లు నిర్మించుకోగా 30, 18అడుగుల రోడ్లను విడదీసి రిజిస్ట్రేషన్లు చేశారు. కాలక్రమేణా మధిర అభివృద్ధిలో భాగంగా అనేక ఇళ్ల నిర్మాణాలు జరిగినప్పటికీ ఇప్పుడు కొంతమంది రియల్టర్లుగా అవతారమెత్తి ఎస్సీ కాలనీవాసుల నుంచి తక్కువ ధరలకు స్థలాలను కొనుగోలు చేసి వాటి పక్కనే ఉన్న రోడ్లను సైతం కలుపుకొని ఇళ్లనిర్మాణాలు చేపడుతున్నారు. మునిసిపల్, టౌన్‌ప్లానింగ్ అధికారులు రియల్టర్లతో కుమ్మక్కై అందినకాడికి ముడుపులు దండుకొని ఫర్మిషన్లను జారీ చేస్తున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే 12వ వార్డులో అక్రమంగా రోడ్డును ఆక్రమించి నిర్మిస్తున్న కాంప్లెక్స్ పనులను కాలనీపెద్దలు, కాలనీవాసులు అడ్డుకొని నిరసన తెలిపారు. ఇవేకాకుండా మధిర మునిసిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో రోడ్లను సైతం ఆక్రమించి బహుళ అంతస్థులు నిర్మిస్తున్నా పట్టించుకొనే నాథుడే కరువయ్యారని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రస్తుతం రోడ్డును కబ్జా చేసి కాంప్లెక్స్ నిర్మిస్తున్న రోడ్డు స్థానంలో సిమెంట్ రోడ్డు మంజూరైంది. కొన్ని అవాంతరాల మూలంగా అప్పట్లో ఆరోడ్డును వేయకుండా నిలిపివేశారు. ఇదే అదునుగా భావించిన రియల్టర్లు రోడ్డును సైతం కబ్జా చేసి కాంప్లెక్స్ నిర్మించేందుకు బుధవారం రాత్రే పనులు మొదలుపెట్టారు. గురువారం కాలనీవాసులు కాంప్లెక్స్ నిర్మాణ పనులను అడ్డుకొని నిరసన తెలిపారు. ఇంతజరుగుతున్నా రియల్టర్లు కొంతమంది మధ్యవర్తులతో ఆరోడ్డు విషయమై బేరసారాలు చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా మునిసిపాలిటీ అధికారులు, పాలకవర్గం కళ్లు తెరిచి రోడ్డును ఆక్రమించి చేపట్టిన కాంప్లెక్స్ నిర్మాణాన్ని నిలిపివేయించి కబ్జాదారులపై చర్యలు తీసుకొని సీసీ రోడ్డు వేయాలని కాలనీవాసులు కోరుతున్నారు. రోడ్డు నిర్మించకపోతే ఆందోళనలు చేపడతామని కాలనీవాసులు హెచ్చరిస్తున్నారు. ఇదిలా ఉంటే గతంలో మధిరనుంచి దెందుకూరు వెళ్లే డొంకను రెవెన్యూ, మునిసిపల్ అధికారులు ఎన్నిసార్లు సర్వే చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో రియల్టర్ల దందా మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతుంది.

ఇదిలా ఉంటే మధిర మునిసిపాలిటీలో బహుళ అంతస్థుల విజయానికొస్తే రెండు నుంచి మూడు అంతస్థులకు ఫర్మిషన్లు తీసుకొని ఐదారు అంతస్థులు నిర్మిస్తున్నా అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తుండటం పట్ల పేద, మధ్యతరగతి ప్రజలు విస్మయానికి గురవుతున్నారు. మునిసిపాలిటీ పరిధిలో పేద, మధ్యతరగతి ప్రజలు చిన్న షెడ్ వేసుకోవాలంటేనే అధికారులు ముప్పుతిప్పలు పెట్టి మూడుచెరువుల నీళ్లు తాగిస్తూ అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోతున్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీ నాయకుల అండదండలతో బహుళ అంతస్థులు నిర్మిస్తున్నా మునిసిపల్ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మునిసిపల్, టౌన్‌ప్లానింగ్ అధికారులు నిద్రను వీడి అక్రమ, బహుళ అంతస్థుల కట్టడాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

**సిమెంట్ రోడ్డు నిర్మించాలి...**

**పుల్లూరి బాబు, 12వార్డు మాజీ కౌన్సిలర్**



గతంలో అంతర్గత రోడ్డు స్థానంలో సిమెంట్ రోడ్డు మంజూరైంది. కొన్ని కారణాల వల్ల రోడ్డు నిర్మాణాన్ని నిలిపివేశారు. ప్రస్తుతం కొంతమంది తమ రోడ్డును ఆక్రమించుకొని షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని చేపట్టారు. మునిసిపల్ అధికారులు స్పందించి కబ్జాదారులపై చర్యలు తీసుకొని సీసీ రోడ్డు చేపట్టాలి.

**అధికారులు స్పందించకుంటే ఆందోళనకు దిగుతాం...**

**గట్టిగుండె రవి, కాంగ్రెస్ నాయకుడు**



తమ కాలనీలో విజయవాడ రోడ్డుకు పక్కగా ఉన్న మునిసిపాలిటీ రోడ్డు పడమరవైపు ఆక్రమించి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టారు. గుట్టచప్పుడు కాకుండా రాత్రి సమయంలో కబ్జాదారులు లైట్లు ఏర్పాటు చేసుకొని ఈ నిర్మాణ పనులను చేపడుతున్నారు. మునిసిపల్ అధికారులు స్పందించకుంటే ఆందోళనలు చేపడతాం.

**అక్రమ నిర్మాణాన్ని చేపడుతున్నా పట్టించుకోని అధికారులు**

**గద్దల రూతయ్య, కాలనీ పెద్దలు**



రోడ్డును ఆక్రమించి అక్రమ కట్టడాన్ని నిర్మిస్తున్నారని మునిసిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా కూడా చర్యలు తీసుకోకపోగా అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. ఈ అక్రమ కట్టడాన్ని వెంటనే నిలిపివేయాలి.

**ఇది గతంలో ఉన్న రోడ్డే...**

**రెడపంగి జయ, కాలనీ పెద్దలు**



గత 25సంవత్సరాల నుంచి ఆరోడ్డు ఉంది. ఇప్పుడు కొత్తగా అక్కడ రోడ్డు లేదని కబ్జాదారులు రోడ్డును ఆక్రమించి షాపింగ్ కాంప్లెక్స్‌ను నిర్మిస్తున్నారు. ఇప్పటికైనా మునిసిపాలిటీ అధికారులు అక్రమ నిర్మాణాన్ని నిలిపివేసి రోడ్డును నిర్మించాలని కోరుతున్నాం.

# పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత

## -డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ స్వప్నకుమారి




**భద్రాచలం, ప్రభాతవార్త :**

పచ్చని చెట్లు - ప్రగతికి మెట్లు పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత అని, ప్రతి విద్యార్థి మొక్కలను నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకుంటే వాతావరణం ఎంతో ఆహ్లాదకరంగా ఉండి మనమందరం ఆరోగ్యంగా జీవిస్తామని కళాశాల ప్రిన్సిపల్ స్వప్నకుమారి విద్యార్థులకు సూచించారు. ప్రపంచ అటవీ దినోత్సవం కార్యక్రమం సందర్భంగా తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల బాలురు, మెట్టగూడెం మణుగూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ .. పచ్చని చెట్లు అనేవి వాతావరణ కాలుష్యాన్ని నియంత్రిస్తాయని, వాతావరణం కలుషితమైనప్పుడు దానిలోని చెడును గ్రహించి మనకు ప్రాణవాయువును అందిస్తాయని, అటువంటి చెట్లను నరకకుండా కాపాడుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థి తమ ఇంటిలో గాని, కళాశాలలో గాని పొలం గట్లలో గాని, ఖాళీ ఉన్న ప్రదేశాల్లో విరివిగా మొక్కలు నాటి ముఖ్యంగా ప్రజలకు పనికి వచ్చేవి. పండ్లకు సంబంధించిన మొక్కలు నాటి వాటి సంరక్షణను చూసుకుంటే అవి పెద్ద పెరిగి రుచికరమైన పండ్లను అందిస్తాయని, మీరు ఉన్నా లేకున్నా మీరు నాటిన మొక్క పెద్దదైనప్పుడు మిమ్మల్ని తప్పకుండా ప్రజలు స్మరించుకుంటారని ఆమె అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఇటువంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని ప్రజలకు మంచి మంచి సలహాలు సూచనలు ఇస్తూ తప్పకుండా మొక్కలు నాటించి వాటి బాధ్యతను చేపట్టేవిధంగా వారికి అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. అనంతరం కళాశాల విద్యార్థులు మిట్టగూడెం నుంచి కళ్యాణపురం వరకు ర్యాలీ నిర్వహించి అడవుల యొక్క విశిష్టతను గ్రామ ప్రజలకు తెలియజేస్తూ ర్యాలీ అనంతరం కళాశాల ప్రాంగణంలో చెట్లను నాటి వాటి ప్రాముఖ్యత గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల బొటని విభాగం, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అడవుల రక్షణ అందరి బాధ్యత

## -మణుగూరు ఎఫ్ఆర్వో జి.ద్వాలియా

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 21 ః**



అడవుల రక్షణ అందరి బాధ్యత అని అడవులను రక్షించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని మణుగూరు ఎఫ్ఆర్వో జి. ద్వాలియా అన్నారు. ఆయన గురువారం ప్రపంచ అటవీ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా మణుగూరు మండల కేంద్రంలో ఫారెస్టు శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవులను నరికివేయడం మూలంగా అనేక నష్టాలు ఉన్నాయన్నారు. అడవులు ఉంటేనే వర్షాలు పుష్కలంగా కురుస్తాయని అన్నారు. అడవులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అడవులు అభివృద్ధి వలన జంతువులు, పక్షులు, వన్యప్రాణులు సంరక్షించబడతాయన్నారు. తొలుత మణుగూరు ఫారెస్టు డివిజనల్ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు అక్కడి నుండి సురక్షా బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం అంబేద్కర్ సెంటర్ మానవహారంగా ఏర్పడ్డారు. ఈ కార్యక్రమంలో ఫారెస్టు సెక్షన్, బీట్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్‌శాఖకు శిక్షణ కానిస్టేబుళ్లు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలి

**- పోలీస్ కమిషనర్ సునీల్‌దత్**





క్రైం ఖమ్మం, మార్చి21, ప్రభాతవార్త:- ట్రైనీ కానిస్టేబుళ్ల వృత్తి నైపుణ్యాని ్న మరింత పెంపొందించేందుకు తొమ్మిది నెలల శిక్షణ చాలా కీలకమైనదని పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ అన్నారు. గురువారం పోలీస్ శిక్షణ కేంద్రాన్ని పోలీస్ కమీషనర్ సందర్శించారు. శిక్షణలో భాగంగా ఫైరింగ్ రేంజ్ నందు సిబ్బందికి ఇస్తున్న ఫైరింగ్ ప్రాక్టీస్ శిక్షణను పోలీస్ కమీషనర్ దగ్గర ఉండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ ప్రజల ఉజ్వల భవిష్యత్తుకు మీరంతా సుదీర్ఘకాలంపాటు సగర్వంగా అందించబోయే సేవలకు శిక్షణ చాలా కీలకమైనదని అన్నారు. ఇందుకోసం కావాల్సి న శక్తి సామర్ధ్యాలను, నిబద్ధతను శిక్షణలో మేము మీకు నేర్పిస్తామని, మీ లక్ష్యాలను నెరవేర్చుకోవడానికి అంకితభావంతో ముందుకు వెళ్తూ పోలీస్‌శాఖకు పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తారని విశ్వసిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి గణేష్, ఏసిపి రవి, ఏఆర్ ఏసిపి నర్స య్య, ఆర్ఐలు తిరుపతి, అప్పలనాయుడు, నాగుల్‌మీరా పాల్గొన్నారు.

# కిరణ్‌కు ఐఎఫ్‌టియు నివాళులు

కార్పొరేషన్, మార్చి21, ప్రభాతవార్త:- ఐఎఫ్‌టియు రాష్ట్రనాయకుడు మోటర్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ కిరణ్ మృతి పట్ల ఐఎఫ్‌టియు ఖమ్మం జిల్లా కమిటి అధ్యక్షులు వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామయ్యలు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిరణ్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం హైదరాబాద్‌లోని తన నివాసంలో మృతి చెందారన్నారు..వారు కార్మిక ఉద్యమానికి కిరణ్ ప్రగతిశీల ఉద్యమాలకు, ఆటో కార్మికులకు అండగా ఉంచడంలో ముఖ్య భూమిక పోషించారు. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి ముందు నుండి పోరాడిన వ్యక్తి కామ్రేడ్ కిరణ్ అన్నారు. కిరణ్ కుటుంబానికి ఐఎఫ్‌టియు ఖమ్మంజిల్లా కమిటి తరుపున సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు.

# వాహనదారులు హెల్మెట్ ధరించాలి



**నెంబర్ ప్లేట్ లేని 6వాహనాలపై కేసు నమోదు**

**ట్రాఫిక్ సిఐ మోహన్‌బాబు**

క్రైం ఖమ్మం, మార్చి21, ప్రభాతవార్త:- వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడంతో చాలా మంది రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని ట్రాఫిక్ సిఐ మోహన్‌బాబు తెలిపారు. ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు పర్యవేక్షణలో గురువారం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో జెడ్పి సెంటర్ వద్ద శుక్రవారం ఆయన వాహన దారులకు హెల్మెట్ వాడకం వలన కలిగే ప్రయోజనాలను వాహనదారులకు వివరిస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి తమ విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని సూచించారు.ె హాల్మెట్ ధరించి వాహనాలు నడపటం వలన ఒక రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని అన్నారు. అదే విధంగా నగరంలో నెంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపై తిరుగుతున్న ఆరు ద్విచక్ర వాహనాలపై ఖమ్మంవన్‌టౌన్, టూటౌన్, త్రీటౌన్ పోలీస్ స్టేషన్లలో 420/511 మరియు ఎంవి చట్టం కింద కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. నెంబరు ప్లేట్ లేకుండా తిరిగే వాహనాలు, ర్యాష్ డ్రైవింగ్, హెల్మెట్ ధరించని వాహనాలపై దృష్టి సారించి స్పెషల్‌డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎస్సై రవి, వెంకన్న, సాగర్ పాల్గొన్నారు.

# వైద్యసేవలో జిల్లా ప్రథమ స్థానంలో ఉండాలి





**కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్ రవీందర్ నాయక్**

ఖమ్మం, మార్చి21, ప్రభాతవార్త:- రాష్ట్ర ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమశాఖ సంచాలకులు డాక్టర్ రవీందర్‌నాయక్ ఖమ్మంజిల్లాను సందర్శించారు. మొదట కూసుమంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ప్రజలకు అందుతున్న సేవలన అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు కలగకుండా వైద్య ఆరోగ్య సేవలు అందించాలని ఆదేశించారు. అనంతరం జిల్ల వైద్యఆరోగ్యశాఖాధికారి కార్యాలయం సందర్శించి జిల్లా వైద్య శాఖ ప్రోగ్రాం అధికారుల సమావేశంలో పాల్గొని జిల్లాలో అమలు అవుతున్న ఆరోగ్య కార్యక్రమాలైన, మాతా శిశు సంక్షేమ కార్యక్రమం, ఇమ్యూనైసేషన్ కార్యక్రమం, జాతీయ ఆరోగ్యమిషన్, జాతీయ కీటక జానిత రోగ నివారణ కార్యక్రమం, జాతీయకుష్ఠ నివారణ కార్యక్రమం అసంక్రమణ వ్యాదుల నివారణ కార్యక్రమం మొదలైన కార్యక్రమాలపై రివ్యూచేశారు. ప్రోగ్రాం అధికారులు కార్యక్రమ అమలులో నిబద్ధత పాటించి అమలుపర్చాలని అప్పుడే ప్రజలకు అవసరమైన వైద్యసేవలు అందుతాయని ఆయన చెప్పారు. జిల్లాలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు అమలులో అధికారులు చొరవ చూపి అమలైన కార్యక్రమాలకు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేసి జిల్లాను రాష్ట్రంలో నెంబర్‌వన్‌గా ఉంచాలని ఆయన తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రిలో సిసెక్షన్ ఆపరేషన్‌లు తగ్గించి సాధారణ ప్రసవాలను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది ప్రజలకు వైద్యసేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎంహెచ్‌ఓలు డాక్టర్ సైదులు, డాక్టర్ సీతారాం, డిఐఓ డాక్టర్ ప్రమీల, డాక్టర్ చందు నాయక్, డిఎల్ఓ డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ భాస్కర్ నాయక్, డెమో కాశినాద్, ఎన్‌హెచ్‌ఎండిపిఓ నీలోహన, సిబ్బంది పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్

# ఆర్టీసి ఉద్యోగుల ఇబ్బందులను పరిష్కరించండి

**ఆర్టీసీ ఎండికి మెమోరాండం ద్వారా ఎస్‌డబ్ల్యూఎఫ్ విజ్ఞప్తి**





కార్పొరేషన్, మార్చి21, ప్రభాతవార్త:- తెలంగాణ ఆర్టీసి కార్మికులు అనేక నెలల ఎదురుచూపులు, ఆందోళనలు, విజ్ఞప్తుల అనంతరం టిఎస్ ఆర్టీసి కార్మికులు ఉద్యోగులకు కూడా ప్రావిడెంట్ ఫండ్ హయ్యర్ పెన్షన్‌కు సంబంధించిన డిమాండ్ నోటిసులను అందుకోవడం ప్రారంభం అయ్యిందని ఈ క్రమం కొనసాగేలా చూడాలని హయ్యర్ పెన్షన్ డిమాండ్ నోటిసులు అందుకున్న వారి ఇబ్బందులను తొలగించేలా చూడాలని తెలంగాణ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్‌కు ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్ ఫెడరేషన్ రాష్ట్ర అద్యక్ష ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు, వజ్రాల శ్రీనివాసరావులు మెమోరాండం ద్వారా విజ్ఞప్తి చేశారు. గురువారం మధ్యాహ్నం స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అద్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు, శ్రీనివాసరావులు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఆర్టీసీ కార్మికులు అనేక ఆర్ధిక ఇబ్బందులు పడుతూ తమ కుటుంబ అవసరాల కోసం కరోనా సమయంలో ప్రత్యేకంగా ఆర్టీసి కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటి నుండి రుణ దరఖాస్తులు, మెంబర్‌షిప్ క్లోజింగ్ వంటివి పెట్టుకున్నా డబ్బులు రాని స్థితిలో భవిష్యనిధి సంస్థ నుండి డబ్బుల ఉపసంహరణ చేయక తప్పని స్థితిలోకి నెట్టబడ్డారని హయ్యర్ పెన్షన్‌కోసం చెల్లించాల్సి న డిమాండు నోటిసులు అందుకున్న వారికి డిమాండ్ నోటిసులో చెల్లించాల్సి వచ్చిన మొత్తం వారి ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలో నిల్వలేని పరిస్థితిని ఎదుర్కొంటున్నారని వీరాంజనేయులు శ్రీనివాసరావులు పేర్కొన్నారు. ఆర్టీసి కార్మికుల ప్రావిడెంట్ ఫండ్ అకౌంటులో యజమాని వాటాలో సరిపోయినంత నిల్వ ఉంటేనే హయ్యర్ పెన్షన్ కోసం పి.ఎఫ్ ట్రస్టు చెల్లిస్తుందని అలా లేని పక్షంలో కార్మికుడే ఆ డబ్బును జమ చేయాల్సి వుంటుందని అంటున్నారని, దీని వలన కార్మికుడు తప్పని పరిస్థితిలో ప్రైవేటు అప్పు లకు వెళ్లాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసి ఉద్యోగులు అలా అప్పు పొందడం కూడా చాలా కష్టంగా వుందని వారు పేర్కొన్నారు. ఎపిఎస్ ఆర్టీసి, టిఎస్‌ఆర్టీసి కార్మికులు అందరూ కూడా ఒకే ఉమ్మడి కాతాలో ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ నందు ఉన్నారని ఎపిఎస్‌ఆర్టీసిలో ఇదే పరిస్థితి ఎదుర్కొంటున్న కార్మికులకు వారి ఖాతాలో వున్న మొత్తానికి తోడు ఎంత చెల్లించాల్సి ఉంటుందో అంత ఎపిఎస్‌ఆర్టీసి, పిఎఫ్‌ట్రస్ట్ ఖాతాలో జమ చేయించుకొని మొత్తం అమౌంట్‌ను ఇఫిఎఫ్‌కు పిఎఫ్‌ట్రస్ట్ ద్వారానే ట్రాన్స పర్ చేస్తున్నారని తెలుస్తున్నదన్నారు. కావున టిఎస్‌ఆర్టీసిలో కూడా డిమాండ్ నోటిసులో చూపించిన మొత్తాలకు సరిపోయనన్ని డబ్బులు నిల్వలేని వారి విషయంలో ఎపియస్‌ఆర్టీసిలో అనుసరిస్తున్న పద్దతిని అనుసరించేలా ఉత్తర్వులు ఇప్పించి, కార్మికులకు అన్యాయం జరగకుండా చూడవలసిందిగా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు శ్రీనివాసరావులు ఆర్టీసి యజమాన్యానికి విజ్ఞ ప్తి చేశారు.

# ఖమ్మం బార్ ఆసోసియేషన్ ఎన్నికలబరిలో నిల్చిన అభ్యర్థులు

ఖమ్మంలీగల్, మార్చి21, ప్రభాతవార్త:- 2024-25 సంవత్సరానికి జరుగుతున్న జిల్లా బార్ ఆసోసియేషన్ ఎన్నికల బరిలో నిల్చిన అభ్యర్దుల వివరాలను ఎన్నికల అధికారి మారగాని శ్రీనివాసరావు గురువారం ప్రకటించారు. వారిలో అధ్యక్ష పదవికి పోటీపడ నున్న అభ్యర్దులు కన్నెబోయిన నాగేశ్వరరావు, నేరెళ్ల శ్రీనివాసరావు, చిలుకూరి స్వర్ణకుమారి, ప్రధాన కార్యదర్శి పదవికి కొండపల్లి శ్రీనివాస్ చౌదరి, చింతనిప్పువెంకటేశ్వరరావు, గ్రంధాలయ కార్యదర్శి పదవికి కన్నెగంటి గోపి, దేవరకొండ కళ్యాణి పోటీలో ఉన్నారు. మిగతా పోస్టులు ఏకగ్రీవం అయ్యాయని ఎన్నికల అధికారి తెలిపారు. ఏకగ్రీవం అయన పోస్టులు ఉపాధ్యక్షుడుగా కె.ఉపేందర్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీగా కండే వెంకటేశ్వరరావు, కోశాదికారిగా ఎజ్జగాని శ్రీనివాసరావు, క్రీడలు సాంస్కృతిక కార్యదర్శిగా అలవాల యుగంధర్‌రావు, మహిళా ప్రతినిధిగా తన్నీరు లలితలు ఏకగ్రీవంగా ఎన్నికైనారని బార్ ఆసోసియేషన్ ఎన్నికల అధికారులు మారగాని శ్రీనివాసరావు, కూరపాటి శేఖర్‌రాజు, రాయలపావెల్లు తెలిపారు.




**మణుగూరు, మణుగూరు క్రైం, పినపాక, అశ్వాపురం, కరకగూడెం**

## ఘనంగా ప్రపంచ అటవీ దినోత్సవం

*అశ్వాపురం,మార్చి21,ప్రభాతవార్త*



ప్రపంచ అటవీ దినోత్సవాన్ని గురువారం అశ్వాపురం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మొండికుంట ప్రధాన రహదారిపై పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు,అడవులను కాపాడుట మన అందరి సామాజిక బాధ్యత,చెట్లతోటే మానవాళికి మనుగడ సాధ్యం అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా పాలవాగు సమీపంలోని అడవిలోవున్న ఎర్రమ్మతల్లి ఆలయ ప్రాంగణంలోవున్న చెత్తా చెదారాన్ని ప్లాస్టిక్ కవర్లను ఖాళీ బాటిల్స్‌ను తొలగించి శుభ్రపరిచారు.ఈ కార్యక్రమంలో డీఆర్ఓలు వీరబాబు సుజాత,ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు శంకర్ నాగరాజు,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు రమేష్ బాబూరావు సురేష్ భీమ్‌చందర్‌నాయక్ రమేష్ లక్ష్మణ్ జుంకీలాల్ వాణి సుజాత అరుణ బేస్ క్యాంపు సభ్యులు,స్ట్రైకింగ్ ఫోర్స్ సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాదంలో సత్యనారాయణపురం బీట్ ఆఫీసర్‌కు గాయాలు

*అశ్వాపురం,మార్చి21,ప్రభాతవార్త.*



రోడ్డుప్రమాదంలో రామ చంద్రాపురం పంచాయతీ సత్యనారాయణపురం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ బాబూరావు గాయాలయ్యాయి. ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా అశ్వాపురం ఫారెస్ట్ రేంజ్ కార్యాలయ సిబ్బంది రేంజర్ రమేష్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా పాలవాగు సమీపంలోని ఎర్రమ్మ తల్లి ఆలయప్రాంగణం శుభ్రపరిచి తిరిగి మొండికుంట వస్తుండగా కోతుల గుంపు అడ్డురావడంతో బాబూరావు బైక్ సడన్‌బ్రేక్ వేయడంతో అదుపుతప్పి రోడ్డుపై పడటంతో కుడికాలికి ఎడమచేతికి గాయంకాగా,బాధితుడిని వెంటనే భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.అప్పటివరకు ఆనందోత్సవాలతో ప్రపంచ అటవీ దినోత్సవ వేడుకలు జరుపుకొని అకస్మాత్తుగా ప్రమాదం జరగడంతో సహోద్యోగులు విచారం వ్యక్తం చేస్తున్నారు.

## కాంట్రాక్టు కార్మికుడికి ఆర్థిక సహాయం

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 21 :*




ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న సింగరేణి రైల్వే కాంట్రాక్టు కార్మికుడు కుంట రవికి గురువారం మణుగూరు ఏరియా సివిల్ అధికారులు, కాంట్రాక్టర్ల ఆధ్వర్యంలో ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు చేతులమీదుగా రూ.16వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా సివిల్ అధికారులు రాజేంద్రప్రసాద్, సిద్దిరాములు, పాత్రు, ప్రవీన్, నవీన్, భరత్, సుధాకర్, రవి, వర్మ, దశరథ్, కాంట్రాక్టర్లు మురుగన్, సుబ్బారెడ్డి, కొమురయ్య, కృష్ణ, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

**-టిటిడబ్ల్యూఆర్‌డిసి విద్యార్థుల ర్యాలీ**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 21 :*




ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా మణుగూరు తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల(బాలురు) ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులు అడవుల ప్రాముఖ్యత, ప్రయోజనాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. పచ్చనిచెట్లు ప్రగతికి మెట్లు అని కళాశాల ప్రిన్సిపాల్ జి.స్వప్న కుమారి అన్నారు. ప్రతి ఒక్కరూ అడవులను రక్షించేందుకు కృషి చేయాలన్నారు. పర్యావరణ రక్షణ అందరి బాధ్యత అన్నారు. తొలుత కళాశాల ప్రాంగణంలో చెట్లు నాటడం, మొక్కల పెంపకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అద్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## పోషణ పక్షం

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 21 :*




మణుగూరు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా తల్లులకు అవగాహన కల్పిస్తున్నారు. అందులో భాగంగా గురువారం మణుగూరు సెక్టార్‌లోని అంగన్‌వాడీ టీచర్లు మణుగూరు-3 కేంద్రంలో పోషణ పక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. తల్లులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుశీల తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ వైద్యులు తిరుపతిరావు మృతి

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 21 :*



మణుగూరు పట్టణానికి చెందిన ప్రముఖ్య వైద్యులు డాక్టర్ పల్నాటి తిరుపతిరావు(65) గురువారం మృతిచెందారు. ఇటీవల అనారోగ్యానికి గురైన ఆయనను మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రిలో కుటుంబ సభ్యులు చేర్పించారు. చికిత్స పొందుతూ ఆయన మృతి చెందారు. మణుగూరు పట్టణం, మండల పరిసర ప్రాంత ప్రజలకు సుమారు 5 దశాబ్ధాలుగా ఆయన వైద్య సేవలు అందిస్తున్నారు. సీపీఎం పార్టీలో కీలక పాత్ర పోషించిన ఆయన మృతి పట్ల పార్టీ ప్రగాఢసానుభూతి ప్రకటించింది. మణుగూరు పట్టణంలో పని చేస్తున్న డాక్టర్లకు పెద్ద దిక్కుగా ఉంటూ పట్టణ ప్రజలందరికి సుపరిచుతులుగా సన్నిహిత సంబంధాలు కలిగిన డాక్టర్ తిరుపతిరావు మృతి పట్ల పలువురు ప్రముఖులు, డాక్టర్లు, రాజకీయ పార్టీల నేతలు సంతాపం వ్యక్తం చేశారు. డాక్టర్ తిరుపతిరావు మృతదేహం గురువారం రాత్రికి మణుగూరుకు చేరుకునే అవకాశం ఉందని, శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రిని కలసిన బెల్లయ్యనాయక్

*మహబూబాబాద్,మార్చి21,ప్రభాతవార్త*



ఇటీవల తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార ఆర్థిక సంస్థ చైర్మన్‌గా నియామకం అయిన తేజావత్ బెల్లయ్య నాయక్ గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో ముఖ్య మంత్రిని సత్కరించారు. తనకు చైర్మన్‌గా పదవి అప్పగించినందున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నామీద నమ్మకం ఉంచి ఇంతటి బాధ్యత అప్పగించినందున ఆ పదవికే వన్నెతెచ్చేలా శాయశక్తులా కృషిచేస్తానన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రికి పేరు ప్రఖ్యాతలు తెచ్చేలా పనిచేస్తానని అన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## జనక్‌ప్రసాద్‌ను కలిసిన ఐఎన్‌టీయూసీ బ్రాంచి నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 21 :*



రాష్ట్ర ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ రాష్ట్ర మినిమమ్ వేజస్ అడ్వైజరీ బోర్డు కార్పోరేషన్ ఛైర్మన్‌గా నియమితులైన సందర్భంగా గురువరం హైదరాబాద్‌లో మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.కృష్ణంరాజు ఆధ్వర్యంలో బ్రాంచి నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

## అడవులు ప్రకృతి ప్రసాదించిన వరం

**అడవులను రక్షిద్దాం.. భావితరాలను కాపాడుదాం**

**ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్విని**

*పినపాక, మార్చి 21, ప్రభాతవార్త*




అడవులు ప్రకృతి ప్రసాదించిన వరాలని అలాంటి అడవులను రక్షిస్తే భావి తరాల భవిష్యత్తుకు పునాదులను వేసినవాళ్లం అవుతామని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్విని అన్నారు. ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా గరువారం అటవీ శాఖ కార్యాలయం నుంచి ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డు వరకు సిబ్బందితో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు అనంతరం ఆమె మాట్లాడుతూ భవిష్యత్ తరాల ఆరి జీవన ప్రమాణస్థాయి మెరుగుగా ఉండాలంటే అడవులను రక్షిస్తూ వారికి బహుమతిగా అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న కాలుష్యంతో మానవజాతి మనుగడ ప్రమాద ఘంటికలు మోగుతున్నాయని, ఇటువంటి సందర్భంలో మనిషి అవసరాలకు స్వార్ధానికి అంతరించిపోతున్న అడవులను కాపాడే ఉద్ధేశంతో ఐక్యరాజ్య సమితి మార్చి 21ని ప్రపంచ అటవీ దినోత్సవంగా ప్రకటించిందన్నారు. మానవులు మనుగడకు నీరు ఎంతో అవసరమని, సకాలంలో వర్షాలు పడాలన్న వాతావరణ సమతుల్యత ఏర్పాడన్నా అడవులే ప్రత్యామ్నాయ వనరు అన్నారు. అడవుల రక్షణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే పర్యావరణ సమస్యలు ఏర్పడి ఎన్నో అనర్ధాలు ఎదుర్కోవాల్సిన ప్రమాదం ఉందని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల, అటవీ శాఖ పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ అరుణ, సెక్షన్ ఆఫీసర్సు బీట్ ఆఫీసర్, సిబ్బంది పాల్గొన్నారు.

## టిఆర్‌ఎస్ పార్టీకి బొలిశెట్టి రాజీనామా

*పినపాక, మార్చి 21, ప్రభాతవార్త*



మండల పరిధిలోని గోపాలరావుపేట గ్రామానికి చెందిన టిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొలిశెట్టి నర్సింహారావు ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు గురువారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. టిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుకు తన రాజీనామా లేఖ అందిస్తున్నట్టు ఆయన తెలిపారు. మొదటి నుంచి కాంగ్రెస్‌లో వారి కుటుంబ సభ్యులు సుదీర్ఘకాలం పాటు కొనసాగారు. బొలిశెట్టి నర్సింహారావు గతంలో పినపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులుగా రెండు పర్యాయాలు ఎన్నిక అయ్యారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షునిగా మూడు సంవత్సరాల పాటు కొనసాగారు.

# నూతన జాతీయ విద్యావిధానం-2020ని రద్దు చేయాలి

**-శాస్త్రీయ విద్యాసాధనకు పోరాడదాం**

**-సనాతన దర్మానికి ఆధారంగా తీసుకువస్తున్నదే ఈ నూతన విద్యావిధానం**

**-అశాస్త్రీయ, బ్రాహ్మణీయ ఫాసిజాన్ని తరిమికొడుదాం**

**-డా.ఎంఎఫ్.గోపినాథ్**



ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ

ప్రపంచ దేశాలు శాస్త్ర సాంకేతిక వైపు అడుగులు వేస్తూ ముందుకు వెళుతుంటే నేటి మన దేశ పాలకులు అందవిశ్వాసాల వైపు విద్యార్థులను తీసుకెవెళ్తున్నారని, విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తూ విద్యా కాశాయికరణ, కార్పొరేటీకరణను ప్రోత్సహించే విధంగా వారి విధానాలు ఉన్నాయని ప్రముఖ కార్మికాయలజిస్టు డా.ఎం.ఎఫ్ గోపినాథ్ అన్నారు. గురువారం కాకతీయ యూనివర్సిటీ వృక్ష శాస్త్ర విభాగం సమావేశ మందిరంలో నూతన జాతీయ విద్యావిధానం-2020ని రద్దు చేయాలని, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకులు కామగోని శ్రావణ్, మున్నా గణేష్, ఉప్పుల శివల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యవక్తగా విచ్చేసిన డా.గోపినాథ్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వ విద్యకాషాయికరణ, కార్పొరేటీకరణ చేసేవిధంగా తన అడుగులు వేస్తుందని అలాగే మనువాద సిద్దాంతాన్ని అమలు పరచడంలో భాగంగా నూతన జాతీయ విద్యావిధానం-2020ని తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. అందులో భాగంగానే పాఠ్యపుస్తకాలలో భగత్ సింగ్ అంబేద్కర్ లాంటి మేదావుల చరిత్రతో పాటు జీవ పరిమాణ సిద్దాంతం అయిన డార్విన్ సిద్దాంతాన్ని మాండలీఫ్ అవర్తన పట్టికను తొలగించే కుట్ర చేస్తుందన్నారు. నూతన విద్యావిధానం అనే పేరుతో అశాస్త్రీయమైన అందవిశ్వాసాలతో కూడుకున్న విద్యావ్యవస్థను దేశం కరోనా సమయంలో బిక్కుబిక్కుమంటూ ఉంటే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో ఎలాంటి చర్చ లేకుండా ఆగమేఘాలపై ఎన్ఈపి-2020ని తీసుకువచ్చిందని సాంస్కృతి, సాంప్రదాయాల మాటున ఈ దేశంలోని సంపద కొద్దిమంది చేతిలోనే ఇంకా కేంద్రీకరించబడడానికి సామాజిక సమానతలను పెంచి పోషించడానికి బిజెఇ ప్రభుత్వం చట్టబద్దం చేసే చుట్టం లాంటిదే. ఈ నూతన విద్యావిధానం అని వారు దుయ్యబట్టారు. గత మూడు వేల ఐదు వందల సంవత్సరాల నుండి ఈ దేశం విచ్ఛిన్నం చేయబడిందని, ఎంతో మందికి ఈ దేశంలో భూమిపై చదువుపై హక్కులు లేకుండా చేసిన సనాతన ధర్మానికి ప్రతిరూపమైన మనుధర్మ శాస్త్రానికి మరల మన భావితరాలపై రుద్దే చర్య చేపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం రాక ముందుకు గతంలో ఈ దేశ ప్రజలను పరిపాలించిన సనాతన దర్మం ఎంత మంది ప్రజలను అభివృద్ధి పదంలో నడిపిందో చూడాలని ఈ సందర్భంగా వారు ప్రశ్నించారు. ఈ దేశ మూలవాసుల నిచ చరిత్రను ఖూనీ చేసి కొందరు అంద విశ్వాసాలను అభూత కల్పనలను మన మెదల్లలో బలవంతంగా చొప్పించారని, ధ్వజమెత్తారు. ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే శాస్త్ర సాంకేతిక రంగాలలో విద్యారంగాలలో ఉపాధి రంగాలలో అభివృద్ధి సాధించినప్పుడే అభివృద్ధి చెందుతుంది కానీ అంద విశ్వాసాలను నమ్ముకొని అభివృద్ధి చెందిన దేశం ప్రపంచ పటంలో ఏ ఒక్క దేశం కూడా లేదని వారు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పింగిళి మహిళా కళాశాల అసిస్టెంట్ ప్రొఫేసర్ శంకర్‌నారాయణ సార్ మాట్లాడుతూ ఎన్నో సిరి సంపదలకు నియలమైన ఈ దేశం భారత ప్రజలది అని, ఇది అభివృద్ధి పదంలో నడవాలంటే ప్రతి ఒక్కరు రాజ్యాంగంలోని తమ హక్కులను సాధించుకున్నప్పుడే ఈ దేశం ఆర్థిక అసమానతలు లేని దేశంగా ప్రపంచ పటంలో నిలుస్తుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. అందరికి హక్కులను భారత రాజ్యంగం ప్రసాదించిందని, కానీ అది ఓర్వలేని కొందరు రాజ్యాంగాన్ని మారుస్తామని ప్రగల్భాలు పలకడం దేనికి నిదర్శనం అని ప్రశ్నించారు. విద్యార్థులు, ప్రొఫేసర్లు, బుద్ధిజీవులు, మేదావులు, ఈ దేశ అభివృద్ధి ఆకాంక్షించే ప్రతి పౌరుడు అశాస్త్రీయతకు అంద విశ్వాసాలకు అబూత కల్పనలకు, కార్పొరేటీకరణకు కాషాయికరణకు, కర్మ సిద్దాంతానికి వేదిక కాబోతున్న నూతన జాతీయ విద్యావిధానాన్ని వ్యతిరేకించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైడర్న టీచర్ గోపాల్‌రెడ్డి, వివిధ విద్యా సంఘాల నాయకులు, మాట్లాడారు. ఈ సమావేశంలో యూనివర్సిటీ విద్యార్థులు, యూనివర్సిటి ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు కాకతీయ డిగ్రీ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరాలు ఏర్పాట్లు

**-వ్యాధులకు గురైన పశువులకు ఉచిత మందుల పంపిణీ**

**-పీవీ నరసింహారావు పశు వైద్య విశ్వవిద్యాలయం**

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



ఎన్ఎస్ఎస్(జాతీయ సేవా పథకం) ఆధ్వర్యంలో మండలంలోని జిలుగుల, జగన్నాధపూర్ గ్రామంలో పశువైద్యులు వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారుగా 350 పశువులకు గర్భకోశ, గాలికుంటు, చూడి, సంబంధిత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిఏహెచ్ఓ డాక్టర్ వెంకట నారాయణ, పశు వైద్యాధికారులు దీపిక, అర్చన, పశు వైద్య కళాశాల అధ్యాపక బృందం సభ్యులు ఉషారాణి, సురేష్, విజయలక్ష్మి, ఆనంద్, అమృత్, సంపత్ వంశీకృష్ణ, శ్రీను, రమ్మయ, విజయ భాస్కర్, రాజశ్రీ, అనూష, ప్రీతి, రమేష్, తేజ, సిబ్బంది వనజారాణి, వేణుగోపాల్, కనకయ్య, ఉమా, 39 మంది యూనివర్సిటీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్‌బీ కళాశాలలో గోల్డెన్‌జూబ్లీ సెలబ్రేషన్ క్రీడాపోటీలు

వరంగల్ కలెక్టరేట్, మార్చి 21 ప్రభాతవార్త :



వరంగల్ ములుగురోడ్డు సమీపంలోని ఎల్‌బీ కళాశాలలో గోల్డ్ జూబ్లీ సెలబ్రేషన్స్ పురస్కరించుకుని కళాశాలలో క్రీడాపోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఈ పోటీలను గురువారం కళాశాల ప్రిన్సిపాల్ డా.అరుణ డీహెచ్ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ అరుణ మాట్లాడుతూ యాబై సంవత్సరాల కాలంలో కళాశాలలో జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడాపోటీల్లో కళాశాలకు పేరు ప్రఖ్యాతలు సంపాదించినట్లు తెలిపారు. ఈ కళాశాలలో అనేకమంది క్రీడాకారులు వివిధ ప్రభుత్వ ఉద్యోగాలలో క్రీడా కోట ద్వారా ఉన్నత ఉద్యోగాలు సంపాదించారని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రాజేందర్‌రెడ్డి, పీడీ బి.ప్రభాకర్, కళాశాల అధ్యాపకులు రమణారెడ్డి, రాజేశ్వరరావు, శృతి, రజని, రాఘవేందర్‌రెడ్డి, డాక్టర్ సదానందం, రవీందర్, రాధిక పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతతో మానసిక పరిపక్వత

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 21 ప్రభాతవార్త :

ఆధ్యాత్మికతతో మానసిక పరిపక్వత అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో గురువారం ఉదయం శ్రీరామచంద్ర మిషన్, హార్ట్‌ఫుల్నెస్ ఇన్‌స్టిట్యూట్, కన్హా శాంతివనం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ధ్యానం, రిలాక్సేషన్, స్వచ్ఛతల పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను, ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. 21వ శతాబ్దపు ప్రస్తుత విద్యార్థి, యువత చాలా ఒత్తిడిలో ఉన్నారు. కీలక ఉపన్యాసం చేసిన విశ్రాంత ఐపీఎస్ అధికారి పూర్వపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ ఆదిత్య ఆర్య మాట్లాడుతూ ధ్యానంతో మనస్సు, హృదయాన్ని సమన్వయ పరచవచ్చునన్నారు. వీటి సమన్వయంతో ఏదైనా సాధ్యం అన్నారు. మనస్సు ఎప్పుడైనా క్లిష్టంగా ఉంటుందని, హృదయం సింపుల్‌గా ఉంటుందన్నారు. వివిధ అంశాలను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తెలిపారు. అమెరికా సంయుక్త రాష్ట్రాల నుంచి విచ్చేసిన డాక్టర్ అరిహంత మాధవ మోహన్ మాట్లాడుతూ అంతర్గత శాంతి ద్వారా బహిర్గత శాంతి వస్తుందన్నారు. లోకల్ ఇన్‌చార్జి శారద, రమణ, ఆచార్య గార్లపాటి అచ్చయ్యతోపాటు పలువురు బోధనా బోధనేతర సిబ్బంది,




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

### ఏకలవ్య ప్రవేశాలకు దరఖాస్తులు

గుండాల, మార్చి 21 ప్రభాతవార్త :



రాష్ట్రంలోగల 23 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 2024-2025 విద్యాసంవత్సరానికి దరఖాస్తులు కోరబడుచున్నవని పాఠశాల ప్రిన్స్‌పాల్ సిహెచ్ సంధ్యారాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులు పాఠశాలలో 6వ తరగతిలో కొత్తగా 60 సీట్లు భర్తీ చేయడానికి ఆన్‌లైన్ చివరితేదీ ఈ నెల 22-3-2024 ధరఖాస్తులు స్వీకరించనున్నారు అని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### ప్రారంభమైన గోవిందరాజు జాతర



గుండాల, మార్చి 21 ప్రభాతవార్త :

సనప వంశీయులు శెట్టుపల్లి గ్రామంలో గోవిందరాజు జాతరను



బుధవారం ఘణంగా ప్రారంభించారు. ఈ జాతర మూడురోజుల పాటు అంగ రంగ వైభవంగా అత్యంత భక్తి శ్రద్దలతో గిరిజన సాంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్వహించారు. బుధవారం దేవాలయ శుద్ధి, మంగళవాయిద్యాలతో తోరణబంధన కార్యక్రమం నిర్వహించారు. నేడు ఒక్కపొద్దులతో గోవిందరాజు గద్దెలపైకి ఊరేగింపుగా ఒడ్డెలు, తళపతులు, శివసత్తులు తీసుకొని వచ్చారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ జాతరకు సనప వంశీయులు వివిధ ప్రాంతాలనుండి ఇక్కడికి చేరుకొని జాతరను భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసారు. భక్తులు గోవిందరాజుకు శుక్రవారం తమ మొక్కులు చెల్లించుకుని ఆ దేవుడి ఆశీషులు పొందుతారు దీంతో జాతర ముగుస్తుంది. జాతర సందర్భంగా ఆలయ కమిటి వాలీబాల్ క్రీడలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తళపతులు సనప రాంబాబు, స్వామి, రామ్‌చందర్, శ్రీను, జగ్గారావు, కృష్ణ, సుధాకర్, నాగేశ్వరావు, వడ్డెలు కల్తి సర్వయ్య, శెట్టుపల్లి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### ఉచిత శిక్షణ కోసం దరఖాస్తు గడువు పెంపు : జీఎం

ఇల్లందుఅర్బన్,మార్చి, ప్రబాతవార్త19:

సింగరేణి ఏరియ పరిధిలోని నిరుద్యోగ యువతకు పలు రంగాల్లో ఉచితంగ ఇచ్చే శిక్షణకు సంబందించి ధరఖాస్తు చేసుకునే గడవును పెంచినట్లుజీఎం జాన్ ఆనంద్ తెలిపారు.38 రకాల వృత్తి పరమైన కోర్సులకు ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.ప్రధానంగకాస్మోటాలజీ,టూవీలర్ రిపేర్,ఆర్క్ అండ్ గ్యాస్ వెల్డింగ్,కంప్యూటర్ డీటీపీ, డ్రోన్,సోలార్,సెల్ రిపేరింగ్ తదితర కోర్సులలో ఉచితంగ శిక్షణ ఇవ్వన్నుట్లు తెలిపారు.కాస్మోటాలజీకి ఏలాంటటి విద్యా అర్హత లేదన్నారు.మిగిలిన కోర్సులకు డిగ్రీ,డిప్లమా, పదోవ తరగతి పాస్ అయి ఉండాలన్నారు.అర్హులైన వారుధరకాస్తు చేసుకునే గడువును ఈ నెల 30వరకు పెంచినట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# రోడ్లపైనే వాహనాలు పార్కింగ్

### -పాదచారులకు తలెత్తుతున్న ఇబ్బంధులు- పట్టించుకోని ట్రాఫిక్ యంత్రాంగం

*దమ్మపేట రూరల్ ప్రభాతవార్త :*
నాగరికత పెరిగేకొద్దీ మానవజీవితం ఉరుకులు పరుగుల మయంగా మారింది. కాలం తో పాటుగా వయస్సు కూడా దాటిపోతుంది. గడిచిన కాలాన్ని వయస్సు ను ఒక్కసారి కోల్పోతే మరలా తిరిగిరావని మనందరికీ తెలిసిన విషయమే. ఇదంతా ఎందుకంటే నిత్యం రోజు మొదలవ్వగానే మనిషి జీవితం పరుగులు పెట్టక తప్పదు. ఒక్కసారి ఆగిపోతే మరలా ప్రారంభించడానికి కొంత సమయం అవసరం. అందుకు అడ్డంకిగా మారుతున్నాయి దమ్మపేట పట్టణ నడిబొడ్డున ఉన్న అనుమతుల్లేని దుకాణాల వద్ద వాహనాలు. అసలే ప్రధాన కూడలి. అందునా మహిళలు, చిన్నపిల్లలు, వృద్దులు, విద్యార్డులు అధికారులు, బాలికలు, ఇలా ఒక్కరేంటి ప్రతి ఒక్కరూ తమ రోజు వారీ జీవితం గడపటానికి ఏదో ఒక పనిగురించి రోడ్డుపైకి రావాల్సిందే. వేగంతో పనిలేకుండా కోతికి కొబ్బరికాయ దొరికిన చందంగా తల్లిదండ్రులు కొనిపెట్టిన వాహనమో, లేక వేరే ఇతర స్నేహితులు దగ్గర నుండి తీసుకున్న వాహనమో తీసుకొని రోడ్డుపైకి చక్కెరలు కొట్టే యువకులు , ట్రాఫిక్ తో పనిలేకుండా ఎక్స్ రేటర్ ఉన్నదంతా ఉపయోగించి మితిమీరిన వేగంతో రోడ్డుపై జులాయి తిరుగుళ్ళు, రోడ్డుపై నడిచే పాదచారులకు, సైకిల్ త్రొక్కేవారికి, స్కూటీలు నడిపే బాలికలకు ,షాపులకు వెళ్ళే మహిళలకు అడ్డుగా రోడ్డుపై ఉన్న వాహనాలు, ఆటోలు, ఇలా ఒక్కటేమిటీ.. అంతా గందరగోళం. రోడ్డుపైకి వస్తే..“ అమ్మో ” అనే విధంగా భయానక వాతావరణం కనిపిస్తుందంటూ పాదచారులు భయభ్రాంతులకు లోనవుతున్నారు. డబుల్ రోడ్ లు వేయించి ప్రయోజనం ఏమైనా ఉందా...? అని ఎవరికి వారు ఒక్కసారి ప్రశ్నించుకుంటే సమాధానం వెంటనే వస్తుంది. ఏమంటే డివైడర్ లకు అటుప్రక్కన, ఇటుప్రక్కన కూడా సింగిల్ రోడ్ మాత్రమే ఉపయోగిస్తున్నామని. మరొక సింగిల్ రోడ్ అంతా వాహనాలు, పార్కింగ్‌లు . పట్టణంలో జనాబా శాతం పెరిగి, రద్దీగా ఉంటుందని, పాదచారులకు రోడ్డుపైకి రావడం కష్టతరంగా మారిందని ఒకరిని తప్పుకొని మరొకరు దాటి వెళ్ళాలంటే ఎటునుండి వాహనాలు మీదకి వస్తాయో తెలియని భయంతో ప్రజలు నిత్యం గడుపుతున్నారు. దీనికి తోడుగా డ్రైనీజిలను దాటి రోడ్డుపై పెట్టిన దుకాణాలు, ఏరోజుకారోజు వ్యాపార బండ్లతో ఇబ్బంధులు అంతగా లేకపోయినప్పటికీ , వాటి చుట్టూ వాహనాలను పార్కింగ్ చేయడానికి రోడ్లను అక్రమించడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం లేదంటారా...? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించే అధికారులు ఈ మండలంలో లేరా...? అంటూ ప్రశ్నిస్తున్నారు. సెంట్రల్‌లో డివైడర్ ఏర్పాటు చేశారు బాగానే ఉంది. కానీ డివైడర్ మధ్యలో నుండి కూడా ఎప్పుడు ,ఎక్కడ, ఎలా , ఎవరు అటునుండి ఇటువైపుకు నడుస్తున్నారో తెలియని పరిస్థితి. డివైడర్ ప్రక్క నుండి వెళ్ళే వాహనాలను తగిలి



పాదచారుడితో పాటుగా వాహనదారుడుకూడా ప్రమాధానికి గురయ్యే అవకాశాలు లేకపోలేదు.ఒక ప్రణాళిక ప్రకారం డివైడర్ ఎత్తును నిర్మాణం చేసి ఉంటే ఈ సమస్య తలెత్తే అవకాశం లేదు. ప్రజలు ఎలా పోతేలే అనుకొని బిల్లుల కోసం చేసే కాంట్రాక్టు పనులతో ప్రజలను ఇబ్బంధులకు గురిచేయవద్దని ప్రజలు వేడుకుంటున్నారు. అంతేగాక ఆటోల డ్రైవర్‌లకు కొందరికి లైసెన్సులు, సంబంధిత అధారాలు ఏమీ ఉండటంలేదని, ఓవర్ టేక్ చేసే సమయంలో ట్రాపిక్ నిబంధనలు అనుసరించడంగానీ, లేదా మితీమీరిన వేగంతో డ్రైవింగ్ చేసే విధానంలో గాని తగిన నిబంధనలు పాటించడంలేదనే విమర్శలు ప్రజలనుండి బాగా వినిపిస్తున్నాయి. అకస్మాత్తుగా జరిగే అనాలోచిత ప్రమాదాలకు ఎవరిని భాద్యత చేయాల్సి వస్తుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ట్రాపిక్ సమస్యలపై అధికారులు స్పందించాలని, ముక్యంగా మందలపల్లి క్రాస్ రోడ్ జంక్షన్‌లో ఒక ట్రాఫిక్ అధికారిని నియామకం చేయాలని, హైవే లను క్రాస్ చేసే సమయంలో జరిగే ప్రమాదాలను అరికట్టాలని మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## 23 నుండి బ్రహ్మోత్సవాలు ప్రారంభం - సంతాన వేంకటేశ్వరునిగా ప్రసిద్ది

*అన్నపురెడ్డిపల్లి, , ప్రభాతవార్త*
జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఒకటైన మండల కేంద్రంలోని లోని శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామి వారి దేవాలయం పరిసర ప్రాంతాలలో బ్రహ్మోత్సవాలకు పెట్టింది పేరు. ఇక్కడ కొలువై ఉన్న భూదేవీ శ్రీదేవీ సమేత వేంకటేశ్వరస్వామి వారు సంతాన వేంకటేశ్వరు నిగా ప్రసిద్ధి చెంది భక్తులతో పూజలందు కొంటున్నాడు. 23 వ తేదీ శనివారం నుండి 28 వ తేది గురువారం వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు ఆరు రోజుల పాటు నిర్వహించేందుకు ఆలయ ప్రాంగణాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దుతూ ఏర్పాట్లను









చేస్తున్నారు. 25 వ తేదీ సోమవారం రాత్రి అంగరంగ వైభవంగా స్వామివారి కళ్యాణం జరగనుందని, శ్రీశ్రీశ్రీ త్రిదిండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి వారి మంగళాశాసనములతో శ్రీ పాంచరాత్ర ఆగమ శాస్త్రోక్తముగా ద్రవిడ ప్రబంధ వేద పురాణాది పారాయణాదులతో అత్యంత వైభవంగా ఈ బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నామని ఆలయ మేనేజర్ పాకాల వెంకటరమణ తెలియజేశారు.

**ఆలయ చరిత్ర :** చారిత్రక విలువలు గల ఈ దేవస్థాన ప్రాంగణము నందు లభించిన శిలాశాసనము ప్రకారము సుమారుగా క్రీ.శ. 1286 ప్రాంతంలో రేచర్ల వంశస్థుడైన అన్నపురెడ్డి అనే కాకతీయ సేనాని ఈ ప్రాంతంలో శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి వారికి చిన్న ఆలయమును నిర్మించి స్వామి వారికి నిత్య నివేదన, సేవా కైంకర్యముల కొరకు రాయుడు చెరువు, నల్ల చెరువు క్రింద కొంత భూమిని ఏర్పాటు చేసినట్లుగా తెలియుచున్నది. స్వామి వారికి నిత్య నేదన నిమిత్తం ఏర్పాటుచేసిన భూమి కావున ఆ భూమిని అన్నదైవం గాను, అన్నపురెడ్డి అనే కాకతీయ సేనాని జ్ఞాపకార్ధం ఈ గ్రామాన్ని

అన్నపురెడ్డిపల్లి గా పిలువబడుచున్నది.

18 వ శతాబ్దం చివరలో మైసూరు రాష్ట్రములోని కాళ్ళూరు అనే కుగ్రామము ( మహారాష్ట్రలో ఒక భాగమైన బస్తరు ) నుండి సనాతన ధర్మ పరాయణులైన కాళ్ళూరి వంశస్థులు కాళ్ళూరి వెంకటప్పయ్య మాత్యుల వారు ఆంధ్ర చేరాలనే సదుద్దేశంతో వరంగల్ తాలూకాలో ఉన్న అన్నపురెడ్డిపల్లికి మందీ, మార్బలం, 25 వేల పశుగణంతో చేరారు. అప్పటికే ఈ ప్రాంతాన్ని పరిపాలిస్తున్న కాకతీయ సేనాధిపతి వారికి ఆతిధ్యమిచ్చి స్థానం కల్పించారు. కాళ్ళూరి వెంకటప్పయ్య మాత్యులు అప్పటి నిజాం నవాబు అయిన శ్రీమీర్ మహబూబ్ ఆలీఖాన్ ప్రభుత్వము నుండి లక్ష ఎకరాలను కౌలుకు తీసుకొని సాగుచేయుచున్నారు. వీరి యొక్క 40 సంవత్సరముల వైవాహిక జీవితానంతరం కూడా సంతానము లేక బాధపడుతుండగా ఒకానొక రోజు శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి వారు కలలో దర్శనమిచ్చి తనకు దేవాలయం నిర్మిస్తే సంతానం కలుగ జేస్తానని అభయమిచ్చినారని, అప్పటికే అన్నపురెడ్డి అనే కాకతీయ సేనానిచే చిన్న గుడిగా నిర్మించి ఉన్న దేవాలయాన్ని పున:నిర్మింప జేశారని, ఆ తర్వాత వారికి నలుగురు ప్రయోజకులైన సంతానాన్ని కలుగ జేసినట్లు హేమచంద్రాపురంలోని కీ.శే. కాళ్ళూరి జోగారావు గారిచే వ్రాయబడిన రాజధర్మ ప్రకాశి అనే పుస్తకాన్ని బట్టి తెలియుచున్నది.

ఆనాటి నుండి కాళ్ళూరి వంశస్థులే సుమారు 1969 వరకు ఆలయ బాధ్యతలు నిర్వహించి తదుపరి దేవాదాయ ధర్మాదాయ శాఖకు అప్పగించినారు. చారిత్రక విలువలు గల ఈ దేవాలయం దేవాదాయ శాఖ పరిధిలోకి వచ్చిన తదుపరి ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, కేంద్ర మంత్రి అయిన కీ.శే. జలగం వెంగళరావు కరకమలములచే శంఖుస్థాపన చేయబడి, శీతారామారావు కార్యనిర్వహణాధికారిగా, ఉడత నేని సత్యం చైర్మన్‌గా ఉన్న సమయంలో సుమారు 18 లక్షల రూపాయల దేవస్థాన నిధులతో మహామండపము, ప్రాకార మండ పములను, ఇతరత్రా నిర్మాణములను నిర్మించి నారు. ఇటీవల కాలంలో ఆలయ ప్రాంగణంలో భక్తుల సహాయ సహకారాలతో అన్నమయ్య, గరుత్మంతుని విగ్రహాలతో పాటు శాశ్వత షెడ్లను ఏర్పాటు చేశారు. వంశపారంపర్య ధర్మకర్తలుగా కాళ్ళూరి వంశస్థులు ప్రతి ఏటా హోళీ పౌర్ణమి రోజున జరిగే స్వామివారి తిరు కళ్యాణ మహోత్సవంలో స్వామివారికి పట్టు వస్త్రాలను, తలంబ్రాలను సమర్పించు కొనుచు న్నారు.

ప్రస్తుతం ఈ క్షేత్రంలో స్వామివారు వైష్ణవ సాంప్రదాయ పద్దతులలో పూజలందు కొంటున్నారు. స్వామివారి దేవేరులైన శ్రీలక్ష్మీదేవి, పద్మావతీదేవీ అమ్మవార్లు శ్రీ స్వామివారి వక్షస్థలమందు కాక స్వామి వారి చెంత ఇరువైపులా భక్తులకు అభయ ప్రదాతలుగా ఉండుటచే సంతాన వేంకటేశ్వరునిగానే కాక కళ్యాణ వేంకటేశ్వరస్వామిగా కొలవబడు చుండుటవిశేషము. ప్రసన్న వదనుడైన స్వామివారిని కొలిచిన భక్తుల యొక్క బాధలకు లాలింపునిచ్చి జీవన్ముక్తిని ప్రసాదించే బాలాజీగా కీర్తింపబడుచున్నాడు. ఈ దేవాలయమునందు పాంచరాత్ర ఆగమ శాస్త్ర రీత్యా నిత్యోత్సవ, వారోత్సవ, పక్షోత్సవ, మాసోత్సవ, సంవత్సరోత్సవాదులే కాక లక్ష్మీ శరన్నవరాత్రులు, ధనుర్మాస దీక్ష, గోదాకళ్యాణం కూడా శాస్త్రీయ పద్దతులలో ఘనంగా నిర్వహిస్తున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయానికి విచ్చేయు భక్తుల సౌకర్యార్ధంచలువ పందిర్లు, మంచినీటి వసతి, వైద్యశిభిరం, తాత్కాలిక వసతి సౌకర్యాలతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## బార్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల నూతనకార్యవర్గం

*దమ్మపేట రూరల్ ,మార్చి 21 ప్రభాతవార్త :*





మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటైన జూనియర్ సివిల్ జడ్జి కం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు నందు బార్ అసోసియేషన్ ను ఏర్పాటు చేశారు. ఈ అసోసియేషన్ కు న్యాయవాద ులు అందరూ సమావేశమై అధ్యక్ష,కార్యదర్శులతో పాటుగా 8 మంది ఉన్న కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా నియమించుకున్నారు. వారిలో అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులుగా అశ్వారావుపేటకు చెందిన మారం సతీష్ కుమార్, మందలపల్లి కి చెందిన గొంది మురళీమోహన్‌లు ఎంపిక కాబడ్డారు. వారితో పాటుగా ఉపాధ్యక్షుడిగా ముప్పిడి శ్యాం సుధాకర్, కార్యదర్శి గా లక్కినేని నరేంద్రబాబు,కోశాధికారిగా తామ బాలరాజు,లైబ్రరీ సెక్రటరిగా తుమ్మా రాంబాబు,స్పోర్ట్స్ సెక్రటరిగా షేక్ దర్గావలి,మహిళా భాధ్యులుగా టి.అరుణ కుమారి,ఇసి 1 గా తిర్నాటి సంజయ్, ఇసి 2 గా జి.అప్పారావు నియామకం కాబడ్డారు. వీరి నియామకం పట్ల సీనియర్ న్యాయవాధులు ఉడతనేని శ్రీనివాసరావు, మడుపు వెంకట రమణా చారి,శ్రీనివాసరెడ్డి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## పోషన్ పక్వాడ్



*అన్నపురెడ్డిపల్లి, మార్చి 21, ప్రభాతవార్త*
పోషన్ పక్వాడ్‌లో భాగంగా గురువారం అంగన్‌వాడీ కేంద్రంలో ముగ్గురుచిన్నారులకు అక్షరాభ్యాసాలు నిర్వహించారు. సూపర్వైజర్ గంగాజలం మాట్లాడుతూ ఆరునెలల వరకు పిల్లలకు తల్లిపాలే పట్టించాలని, ఏడవ నెల నుండి తీసుకునే అదనపు ఆహారం, వాటి పోషక విలువలపై తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్‌లు పార్వతి, శివలక్ష్మి, విజయ, కుమారి, లావణ్య, వెంకటలక్ష్మి, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి..



కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పూనాటి బాబురావు, పాపగంటి చిన్నబాబు, సిహెచ్.గోపాలకృష్ణ, కాంపెల్లి చుక్కయ్య, కత్తి యేసురత్నం, బంకా రత్తయ్య, తాతా పుల్లయ్య, సిపిఐ నాయకులు పరిటాల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

*కొణిజర్ల,మార్చి 21,ప్రభాతవార్త:* గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ నాయకులు పూనాటి బాబురావు గురువారం అన్నారు. మండల పరిధిలో గల చిన్నమునగాల గ్రామంలో రూరల్ డవలప్‌మెంట్ ప్రోగ్రాంలో భాగంగా రూ.6లక్షల నిధులతో సిసి రోడ్ల నిర్మాణానికి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పూనాటి బాబురావు, పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజావసరాలను దృష్టిలో పెట్టుకొని ఎన్నికల హామీలో భాగంగా ఆరు గ్యారంటీని చిత్తశుద్ధితో అమలుకు శ్రీకారం చుట్టి ప్రజా సంక్షేమానికై పాటుపడుతూ గ్రామాల అభివృద్ధిలో భాగంగా సిసి రోడ్ల నిర్మాణానికి నిధులను విడుద లచేసి బాటలు వేస్తున్న

# వ్యక్తిగత పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం: వైద్యులు రాధాకృష్ణ

*కొణిజర్ల,మార్చి 21,ప్రభాతవార్త:* వ్యక్తిగత పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించవచ్చని స్థానిక కొణిజర్ల ప్రాథమిక వైద్యశాల వైద్యులు రాధాకృష్ణ అన్నారు. మండల పరిధిలో గల గుబ్బగుర్తి గ్రామపంచాయతీ పరిధిలో గ్రామస్థులు గత వారంరోజులుగా



జ్వరంతో బాధపడుతుండడంతో స్థానిక మండల



ప్రాథమిక వైద్యశాల వైద్యులు దృష్టి సారించి గురువారం ఇంటింటి జ్వర పీడితుల సర్వే కొరకు ప్రత్యేక వైద్యశిబిరాన్ని మండల ప్రాథమిక వైద్యశాల వైద్యులు బృందం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనారోగ్యంతో ఉన్న 51మంది రక్తనమూనాలను సేకరించి, 15మంది జ్వరపీడితులకు వైద్య సాయం అందించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలంటే వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, కాచి చల్లార్చిన పరిశుభ్రమైన నీటినే త్రాగాలని చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధులపై కనీస అవగాహన కలిగి ఉండాలని, అందరూ సంపూర్ణ



ఆరోగ్యాన్ని కలిగి ఉండాలని, గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో మధుసూదన్‌రావు, డాక్టర్ కె.రాజేష్, తులసి, సిబ్బంది పాల్గొన్నారు.

# విధి వంచిత కుటుంబం-అపన్న హస్తం కోసం నిరీక్షణ

*కారేపల్లి,మార్చి 21, ప్రభాతవార్త :* కుటుంబంలో ఏలాంటి ఒడిదుడుకులు లేకుండా సంతోషంగా జీవిస్తున్న కుటుంబం ఒకేసారి ఆ కుటుంబంలో వివిధ కారణాల వల్ల ఆనారోగ్యాల పాలై జీవిస్తున్న కుటుంబం అప్పన్న హస్తం కోసం నిరీక్షణ, మానవతా మూర్తులు ఎవరైనా తమ కుటుంబాన్ని ఆదుకోవాలని బాధజత కుటుంబ సభ్యులు దినదినగండం నూరేళ్ళ ఆయుష్షుగా ఉన్న తమ బ్రతుకలకు ఆర్థికంగా సాయం అందించాలని ఆశగా ఎదురుచూస్తున్నారు. సంతోషంగా సాగుతున్న కుటుంబంలో విధి ఒక్కసారిగా పగబట్టినట్టుంది. ఒకరి యాక్సిడెంట్ తర్వాత ఇప్పటివరకు ఏలాగోలా నెట్టుకొచ్చినా, చేతిలో డబ్బులు లేకపోవడంతో దాతల సాయం కోసం ఎదురుచూస్తున్నారు. వివరాలలోకి వెళితే... కారేపల్లి మండలం గాదెపాడు గ్రామానికి చెందిన భూక్యా సంతుకు, బయ్యారం మండలం బంజాతండాకు చెందిన ప్రమీలతో 13సంవత్సరాల క్రితం వివాహమైంది. వారికి హర్షిత్ అనే కుమారుడు, ప్రవళిక అనే కుమార్తె ఉన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబం అయినా ఏలాగోలా బతుకు బండిని లాగిస్తున్న వారి కుటుంబం పై విధి పగబట్టినట్టుంది. 2017లో వారి కుమారుడు హర్షిత్‌కు జ్వరం వచ్చి మెదడుకు నీరు చేరడంతో హైదరాబాదు రెయిన్బో హాస్పిటల్‌లో 2సార్లు బ్రెయిన్ సర్జరీ చేయించామని, అయితే మొదటిసారి స్టంట్ కడుపుకి వేస్తే అది ఫెయిల్ అయిందని ప్రమీల తెలిపింది. 2వ సారి మెదడులో రిజార్వయర్ రిమూవర్ స్టంట్ వేయించడం జరిగిందని, అసలైతే 6నెలలకు ఒకసారి హాస్పిటల్‌కి వెళ్ళాల్సి ఉన్నా డబ్బులు లేకపోవడంతో వెళ్ళలేక పోతున్నామని, మళ్ళీ తమ బాబుకు ఆపరేషన్ చేయాలని డాక్టర్లు అన్నారని ధీనంగా తెలిపింది. తమ బాబుకు ఇప్పటివరకు రూ. 3లక్షలు దాకా ఖర్చు అయిందని తెలిపింది. తమ కుమారుడు హర్షిత్ కారేపల్లి మోడల్ పాఠశాలలో 7వ తరగతి



చదువుతున్నాడని, అతనికి ఆరోగ్యం బాగా లేకపోవడంతో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియకపోవడంతో తమ ఇంటి వద్ద నుండి పాఠశాలకు రోజు ఆటోలో పంపిస్తున్నామని, నెలకు ఆటోకు రూ. 2,500లు ఖర్చు అవుతుందని తెలిపింది. ఇక తన భర్త సంతుకు 2021లో యాక్సిడెంట్ అయి4, కోమాలోకి వెళ్ళడంతో హన్మకొండ మ్యాక్స్ కేర్ హాస్పిటల్‌లో బ్రెయిన్ ఆపరేషన్ చేయించామని, అయితే ఇప్పుడు అతనికి ఆపరేషన్ చేయాలని డాక్టర్లు అంటున్నారని తెలిపింది. ప్రస్తుతం సంతకు పక్షవాతం వచ్చి ఎడమ చేయ్యి, ఎడమ కాలు పనిచేయడం లేదని, అతను నాకర్ సాయంతో కష్టంగా నడుస్తున్నాడని తెలిపింది. పక్షవాతం రావడం వలన 5నెలల పాటు ప్రతిరోజు ఫిజియోథెరపీ చేయించానని, నెలకు రూ. 30వేలు చొప్పున ఖర్చు అయిందని, ఇంకొక 6నెలలు ఫిజియోథరపి చేయిస్తే అతనికి కాళ్ళు, చేతులు వస్తాయని డాక్టర్లు తెలిపారని, డబ్బులు లేకపోవడంతో చేయించలేకపోతున్నానని, తన అసహాయతను వ్యక్తం చేసింది. మిత్రులు సహాకారంతో ఇంత వరకు నెట్టుకొచ్చామని, ఇక తమ వల్ల కావడం కష్టంగా ఉందని తెలిపింది. వారిద్దరికీ అలా ఉండగా ఇటీవల కాలంలో ప్రమీలకు కూడా క్యాల్షియం లోపంతో కండరాలు, ఎముకలు బలహీనపడడంతో, హైదరాబాదు నిమ్స్ హాస్పటల్‌లో చికిత్స చేయించుకుంది. ఇక డబ్బులు లేకపోవడంతో హాస్పటల్‌కు వెళ్ళడం లేదని ధీనంగా తెలిపింది. తాను ఎంఏ బీఈడి చదివానని, తన భర్త బీఏ బీఈడీ చదివాడని, అయినా తమకు ఉద్యోగాలు రాకపోవడంతో కూలి నాలీ చేసుకుంటూ ఏలాగోలా బ్రతికేస్తున్నా, తమ కుటుంబంలో ముగ్గురికి ఈ విధంగా జరిగిందని ప్రమీల రోధిస్తూ తెలిపింది. ఇంత వరకు స్నేహితుల సహాకారంతో వెళ్ళదీశామని, ఇంకా వారిని సాయం అడగాలంటే ఎలాగోలా ఉందని ప్రమీల వాపోయింది. తమ కుటుంబంలో తమ కుమార్తె ప్రవళిక ఒకతే ఆరోగ్యంగా ఉందని, తను ఇప్పుడు గాచేపాడు ప్రాథమిక పాఠశాలలో 10వ తరగతి చదువుతోందని తెలిపింది. తమకు ఉండడానికి ఇల్లు కూడా లేదని, ఎవరో అప్పు కింద కొన్న జరిగిందని ప్రమీల రోధిస్తూ తెలిపింది. ఇంత వరకు స్నేహితుల సహాకారంతో వెళ్ళదీశామని, ఇంకా వారిని సాయం అడగాలంటే ఎలాగోలా ఉందని ప్రమీల వాపోయింది. తమ కుటుంబంలో తమ కుమార్తె ప్రవళిక ఒకతే ఆరోగ్యంగా ఉందని, తను ఇప్పుడు గాచేపాడు ప్రాథమిక పాఠశాలలో 10వ తరగతి చదువుతోందిన తెలిపింది. తమకు ఉండడానికి ఇల్లు కూడా లేదని, ఎవరో అప్పుకింద కొన్న దాంట్లో కాలం వెళ్ళదీస్తున్నామని తెలిపింది. ఇప్పటి వరకు మిత్రుల సహకారంతో తమ వైద్యానికి రూ. 12లక్షల దాకా ఖర్చయిందని, ఇప్పుడు తమ దగ్గర చిల్లిగవ్వ కూడా లేదని ప్రమీళ రోధిస్తూ తెలిపింది. తమ ఇంట్లో నలుగురు కన్నా ముగ్గురం విధి వంచితులమేనని, మానవతామూర్తులు ఎవరైనా తమ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నామని ధీనంగా తెలిపింది. తమ కుటుంబ పరిస్థితిని చదివిన వారు ఎవరైనా మానవత్వంతో తమను ఆదుకోవాలనుకునేవారు 9652403608 అనే నెంబర్‌కు ఫోన్ పే చేసి తమ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని భూక్యా సంతు, ప్రమళ దంపతులు చేతులు జోడించి వేడుకుంటున్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

### ఎస్సీకార్పొరేషన్‌ను కలిసిన చెన్నారావు

*వైరా,మార్చి 21,ప్రభాతవార్త:* హైదరాబాద్‌లో గాంధీభవన్‌లో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగర గారి ప్రతీమను టిపిసిసి రాష్ట్ర కన్వీనర్ దర్జీ చెన్నారావు కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైనందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

### శని త్రయోదశి పూజలు

*వైరా,మార్చి 21,ప్రభాతవార్త:* వైరాలోని శ్రీహరిహర సుత అయ్యప్ప క్షేత్రంలో 23వ తారీఖు శనివారం శని త్రయోదశి సందర్భంగా క్షేత్రంలో ఉన్న నవగ్రహ దేవాలయాల్లో ఉదయం 5గంటల నుండి నవగ్రహ పూజలు శని భగవానునికి తైలాభిషేకం నిర్వహించబడుతుందని ఆలయ చైరనమన్ కొప్పురావూరి వెంకటకృష్ణ తెలియజేశారు. అదేవిధంగా భక్తులు గ్రహశాంతి కొరకై శివాలయంలో శివ అభిషేకాలు చేసుకోవడం వలన గృహ శాంతి కలుగుతుందని తెలిపారు. శని త్రయోదశి పూజలు నిర్వహించుకోదలచుకున్న భక్తులు ఆలయ కౌంటర్‌లో పూజ రుసుము సామాగ్రికి రూ.358లు చెల్లించాలని గోత్రనామ పూజలకు వంద రూపాయలు చెల్లించాలని తెలిపారు.

### వ్యాపార నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి: ఎస్సై భాగ్యరాజ్


వైరా, మార్చి21,ప్రభాతవార్త: వైరాలోని దుకాణదారులకు ఎస్సై భాగ్యరాజ్ తగిన సూచనలు ఇచ్చారు. ఎన్నికల నిబంధనలను వ్యాపారాలు కచ్చితంగా పాటించాల్సిందేనని అన్నారు. గురువారం వైరా పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన దుకాణదారులతో సమావేశమై మాట్లాడుతూ ప్రతి దుకాణంలో జరిగే లావాదేవీలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఆన్‌లైన్‌లో బదిలీల విషయంలో లీగల్‌గా ఉండాలని పేర్కొన్నారు. బ్యాంకు డిఆజిట్ చేసే సమయంలో ఆధారాలు పక్కాగా ఉండాలని సూచించారు.

### 24న కారేపల్లిలో శ్రీవేంకటేశ్వరస్వామి కళ్యాణం

*కారేపలి, మార్చి 21, ప్రభాతవార్త :* దేవాదాయశాఖ ఆధ్వర్యంలోని కారేపల్లి సంత శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 24న స్వామి కళ్యాణోత్సవం నిర్వహింస్తున్నట్లు నిర్వాహాణాధికారులు తెలిపారు 24 తేదిన వేదపండితుల సమక్షంలో ఉదయం విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనము, ఋత్విగ్వరణము, రక్షాబంధనపూజ, ద్వారతోరణపూజ, అరగింపు, తీర్థప్రసాద వినియోగము జరుగుతుందని తెలిపారు మధ్యాహ్నం స్వామి వారి కళ్యాణ వేడుక నిర్వహిస్తామన్నారు సాయంత్రం శ్రీలక్ష్మి పద్మావతి సహిత వేంకటేశ్వరస్వామి వార్ల ఊరేగింపు కనులపండువగా జరగబోతుందని భక్తులు అధికసంఖ్యలో హాజరుకావాలని కోరారు.

### ధాను నాయక్ వర్ధంతి వేడుకలు

*కారేపల్లి, మార్చి 21,, ప్రభాతవార్త :*




బంజారా జాతి మహనీయుడు ధాను నాయక్ వర్ధంతి వేడుకలను కారేపల్లి మండల కేంద్రంలోని బంజారా కాలనీలో ఘనంగా నిర్వహించారు. థాను నాయక్ 74వ వర్ధంతి కార్యక్రమంలో భాగంగా ఆయన చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం బంజారా నాయకులు మాట్లాడుతూ లంబాడ జాతి కోసం ధాను నాయక్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో లంబాడీల ఐక్యవేదిక లైవ్ జిల్లా ఇన్చార్జి బాలునాయక్, ఎల్ ఎస్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్యారాంకోటి రాథోడ్, బంజారా నాయకులు బాణోత్ రాములు నాయక్, ధరావత్ రాంజీ నాయక్, యూడ్ చిన్నమల్లు నాయక్, గుగులోత్ పంతుల నాయక్ బానోత్ శంకర్ నాయక్ ఆంగోత్ కుమార్ నాయక్, ప్రేమ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జక్కంపూడిని పరామర్శించిన మండల నాయకులు

తల్లాడ, మార్చి 21, ప్రభాతవార్త

మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తిని గురువారం తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు, నాయకులు మారెళ్ళ లక్ష్మణరావు, ఎక్కిరాల సుదర్శన్, శీలం ముత్తారెడ్డి, పగడాల నాగార్జునరెడ్డి, ఉప్పెర్ల రామారావు, ఏన్కూరు మండల కాంగ్రెస్ నాయకులు గుత్తా వెంకటేశ్వర్లు, టిడిపి మండల నాయకులు రావూరి రవి ప్రసాద్, దుగ్గినేని వెంకటేశ్వర్లు, వేముల గోవిందు,



మొక్కా కృష్ణార్జున్, పోతురాజు, కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

# గండుగులపల్లిలో వెదురు ప్లాంటింగ్ ఏర్పాటుకు సన్నాహాలు


### ఫ్లవరింగ్ వచ్చి చెట్లు ఎండుతున్న ప్లాంటేషన్

### వచ్చే వర్షాకాలం నాటికి వెదురు మొక్కలు నాటేందుకు సిద్ధం

సత్తుపల్లి,మార్చి 21, ప్రభాతవార్త:

అటవీ అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ సత్తుపల్లి డివిజన్ (టిఎస్ ఎఫ్‌డిసి) పరిధిలోని గండుగులపల్లి 1979 సిరీస్‌లోని 125 ఎకరాల విస్తీర్ణంలోని వెదురు ఫ్లాంటేషన్ ఫ్లవరింగ్ వచ్చి చెట్లు ఎండి పోతున్న దృష్ట్యా వీటి స్థానంలో కొత్త వెదురు ప్లాంటేషన్ ఏర్పాటు చేయడానికి రాష్ట్ర అటవీ అభివృద్ధి మేనేజింగ్ డైరెక్టర్







చంద్రశేఖర్ రెడ్డి ఆదేశానుసారం సత్తుపల్లి డివిజనల్ మేనేజర్ గణేష్ వారి సిబ్బంది ఆధ్వర్యంలో సన్నాహాలు చేస్తున్నారు. వెదురుకు వెయ్యి లాభాలు అనే సామెతకు ధీటుగా అటవీ అభివృద్ధి సంస్థ అధికారులు ప్రతి ఏటా ఈ ఎదురు ప్లాంటేషన్ నుండి లక్షలాది వెదురుబొంగులు సంస్థ ఇచ్చిన అనుమతి ప్రకారం బొంగులు నరికించి డిపోకు తరలించి వేలం పాటల ద్వారా కోట్లాది రూపాయలు టిఎస్ ఎఫ్‌డిసి ద్వారా ప్రభాత్వానికి ఆదాయం సమకూరుస్తున్నారు. ప్రతి వెదురు ప్లాంటేషన్ జీవిత కాలం 40 సంవత్సరాలు కాలపరిమితి కావకడంతో గండుగులపల్లి 1979 సిరీస్‌లో 43 ఏళ్ల కావడంతో ఫ్లవరింగ్ వచ్చి చెట్లు పూర్తిగా ఎండిపోవడంతో ఈ ప్రదేశంలో కొత్తగా మరో ఎదురు ప్లాంటేషన్ వేయడానికి ఆ శాఖ సిబ్బంది సమాయత్తం అవుతున్నారు. ప్రతి ప్లాంటేషన్ జీవితకాలం 40 సంవత్సరాలు అయినప్పటికీ దీనికి అధనంగా 43 సంవత్సరాలు దాటిందని ఆ శాఖ అధికారులు పేర్కొంటున్నారు.

ఈ ప్లాంటేషన్ నుండి విత్తనం తయారీ :

ప్రతి వెదురు ప్లాంటేషన్ జీవితకాలం 40 సంవత్సరాలు అయినప్పటికీ దీని ద్వారా మరలా మొక్క వేయడానికి, విత్తనం తయారు చేయడానికి వీలు ఉంటుందని అధికారులు అంటున్నారు. ఈ విత్తనం నెల రోజుల్లో తయారవుతుందని, హెక్టారుకు 400 మొక్కల చొప్పున నాటవచ్చని, ప్రతి మొక్కకి మొక్కకి 5 మీటర్లు వ్యవధిలో నాటడం జరుగుతుందని పైన తెలిపిన గండుగుపల్లి సిరీస్‌లో 125హెక్టార్ల విస్తీర్ణంలో భూమిలో ఏ విధమైనటువంటి తుప్పలు, గోతులు లేకుండా చదును చేసి వచ్చే వర్షాకాలం నాటికి మొక్కలు వేసేందుకు ముమ్మరంగా ప్రయత్నం చేస్తున్నామని సత్తుపల్లి ఎఫ్‌డిసి డివిజనల్ మేనేజర్ గణేష్ గురువారం ప్రభాతవార్తకు తెలిపారు.

# మలిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ప్రముఖులు

సత్తుపల్లి, మార్చి 21, ప్రభాతవార్త:

సత్తుపల్లి పట్టణానికి చెందిన మలిరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మలిరెడ్డి మురళీరెడ్డి సోదరుల మాతృమూర్తి వీర రాఘవమ్మ ఇటీవల మృతి చెందగా, ఆమె దశదిన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఆ పార్టీ ప్రముఖులు శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, కొండపల్లి రమేష్‌రెడ్డి, నరుకుళ్ల శ్రీనివాసరావు, కంచర్ల నాగయ్యలు మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, జిల్లా బీసీ సంక్షేమ





సంఘం అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, భీమిరెడ్డి సుబ్బారెడ్డి తదితరులు వేరు వేరుగా ఆయన స్వగృహానికి వెళ్లి వీర రాఘవమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం వారి కుమారులైన మలిరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మలిరెడ్డి మురళీరెడ్డిలను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# ఘనంగా ప్రపంచ కవితాదినోత్సవం

సత్తుపల్లి,మార్చి 21, ప్రభాతవార్త:

ప్రపంచ కవితాదినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ గ్రంథాలయంలో గురువారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. చదవడం,వ్రాయడం మరియు బోధించడం వంటి అంశాలపై గ్రంథాలయ లైబ్రేరియన్ మల్లిఖార్జునరావు, విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర కవితామహుడు అల్లసాని పెద్దన, ప్రజా కవి కాళోజి నారాయణరావు, వికటకవి తెనాలి రామకృష్ణుడు శ్రీశ్రీ, గురజాడ అప్పారావు, నన్నయ్య, తిక్కన, ఎర్రన, పోతన, గద్దర్, గోరటి వెంకన్న, తదితర కవులు వారు రచించిన రచనలు మరియు కవితల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.



## పార్లమెంట్ ఎన్నికలకు ఓటర్ల జాబితా సిద్ధం

కల్లూరు, మార్చి 21, ప్రభాతవార్త



సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికలకు ఓటర్ల జాబితా సిద్ధంగా ఉన్నట్లు ఆర్డిఓ శ్రీనివాస్ తెలిపారు. తల్లాడ మండలంలో 45,706, కల్లూరు 53,620, పెనుబల్లి 43,133, సత్తుపల్లి 63,823, వేంసూరు 36,524 కాగా వీరిలో 1,24,774 మహిళలు, పురుషులు 1,18,010 ఓటర్లు నమోదైయున్నారు. థర్డ్ జెండర్లు 12 మంది నమోదైనట్లు ఆర్డిఓ తెలిపారు. అదే విధంగా 18 సంవత్సరాలు నిండి నమోదు కాని యువతీ యువకులు ఉన్నట్లైతే నమోదుకు అవకాశం ఉందని పేర్కొన్నారు. మొత్తం ఓటర్లు 2,42,796 మంది సత్తుపల్లి నియోజకవర్గంలో నమోదై ఉన్నట్లు తెలిపారు. ఓటర్ల జాబితాను ఆయా తహశీల్దార్ల వద్ద సిద్ధంగా ఉంచినట్లు వివరించారు. నియోజకవర్గంలో మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారని తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే సండ్ర పరామర్శలు





పెనుబల్లి, మార్చి 21, ప్రభాతవార్త

మండల పరిధిలోని భవన్నపాలెం గ్రామానికి చెందిన గొల్లమండల ఏసోబు ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని గురువారం మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరామర్శించి, యేసోబు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కనగాల వెంకట్రావు, జట్పిటిసి చెక్కిలాల మోహన్‌రావు, మండల నాయకులు లక్కినేని వినీల్‌బాబు, చెక్కిలాల లక్ష్మణరావు, చెలికాని నీలాద్రి రావు, మాయర చిన్ని, రాము, దారా మారేష్, కర్రి మోహన్‌రావు, నల్లబోతుల చెన్నారావు, శ్రీను, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇటీవల అనారోగ్యానికి గురైన పెనుబల్లి మండల జట్పిటిసి చెక్కిలాల మోహన్‌రావును గురువారం మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షకు ఒకరు గైర్హాజరు

కల్లూరు, మార్చి 21, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కల్లూరులో గురువారం జరిగిన పదవ తరగతి పరీక్షకు ఒకరు గైర్హాజరు అయ్యారు. మొత్తం 658 మంది విద్యార్థులకు గాను 657 మంది హాజరైనట్లు పర్యవేక్షకులు తెలిపారు. ఒకరు గైర్హాజరు అయినట్లు తెలిపారు.

## 25వ తేది అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు

కల్లూరు, మార్చి 21, ప్రభాతవార్త

కల్లూరు కనకగిరి శివాలయం నందు అయ్యప్పస్వామి జన్మదినం సందర్భంగా ఈ నెల 25వ తేది సోమవారం ఉదయం గం. 7.00ల నుంచి అభిషేకములు నిర్వహిస్తున్నట్లు కల్లూరు శ్రీ హరిహరాసుత అయ్యప్పస్వామి భక్త బృందం ఒక ప్రకటనలో తెలిపారు. అదే రోజు ఉదయం గం. 11.00ల నుంచి అన్నప్రసాద వితరణ నిర్వహించడం జరుగుతుందని అందరూ విచ్చేసి అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేసి అయ్యప్పస్వామి కరుణ కటాక్షమునకు పాత్రులు కాగాలరని వారు కోరారు. అన్నదాన కార్యక్రమానికి సహకరించాల్సిన దాతలు ధన, వస్తు రూపంలో 9885417547 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి



నేలకొండపల్లి, మార్చి 21 (ప్రభాతవార్త): రైతాంగం పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు డిమాండ్ చేసారు. గురువారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు మండల సిపిఎం కమిటీ సమావేశం సిపిఎం నాయకుడు రచ్చ నర్సింహారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో గుడవర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులు అధిక శ్రమకోర్చి వర్షాభావ పరిస్థితులను తట్టుకుని పొలాల దగ్గరే ఉంటూ రాత్రి, పగలు కష్టించి పండించిన వరి పంట దళారుల పాలవుతుందని ఆయన ఆవేదన చెందారు. దీంతో రైతులు ఆర్థికంగా బాగా నష్టపోతున్నారని ఆయన చెప్పారు. దళారులు, రైస్‌మిల్లర్లు కుమ్మక్కై రైతుల ధాన్యానికి ధర తగ్గించి కొంటున్నారని ఆయన చెప్పారు. ప్రభుత్వ అధికారులు పర్యవేక్షణ జరిపి ధర తగ్గించకుండా రైస్ మిల్లర్లను కంట్రోల్ చేయాలని ఆయన చెప్పారు. ధాన్యానికి మొన్నటి వరకు క్వింటాలుకు ధర రూ.2550లు చొప్పున కొనుగోలు చేసారని, ఈ దఫా ధాన్యం క్వింటాలుకు రూ.2వేలు నుంచి రూ.2200లుకే కొనుగోలు చేస్తున్నారని, ఇది రైతులను దోపిడి చేయడమేనని ఆయన అన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం స్పందించకపోతే రైతులతో పెద్దఎత్తున ఆందోళన చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల సిపిఎం నాయకులు ఏటుకూరి రామారావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, బెల్లం లక్ష్మీ, దుగ్గి వెంకటేశ్వర్లు, సామాల మల్లికార్జున్‌రావు, మందడపు ప్రకాషరావు, కందరబోయిన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## ఊపందుకున్న కామేపల్లి కళాశాల అడ్మిషన్ల ప్రచారం



కామేపల్లి, మార్చి 21 (ప్రభాతవార్త): పదవ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు జరుగుతుండగా ఆ పరీక్షా కేంద్రాల వద్ద ఒక పది నిమిషాల పాటు ప్రతిరోజు తమ కళాశాలలో ప్రవేశాలకు సంబంధించిన ప్రచారాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల కామేపల్లి అధ్యాపకులు నిర్వహిస్తుండటం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతున్నది. ఒక వంక ఇంటర్ పరీక్ష పేపర్ల మూల్యాంకనం జరుగుతూనే ఉన్నది. అయినప్పటికీ తమ సబ్జెక్టులలో ఇంకా మూల్యాంకనం ప్రారంభం కానందున కళాశాలలో ప్రవేశాల పెంపుదల కోసం అందరు అధ్యాపకులు ఆఫీసు సిబ్బంది సహకారంతో ఆ సమయాన్ని కాంపెయినింగ్ కొరకు





వినియోగించడం ముదావహం అని మండలంలో పలువురు అభిప్రాయపడు తున్నారు. కళాశాల బోధన సిబ్బంది మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను, ప్రైవేటు ఉన్నత పాఠశాలలను ఇంతకు ముందే సందర్శించి విద్యార్థులకు తమ కళాశాల పట్ల సంగ్రహ వివరణ ఇచ్చి ఉన్నారు. కళాశాలలో ఎంపీసీ, బైపీసి, సిఈసి, హెచ్ఈసి అన్ని గ్రూపులు తెలుగు మీడియం ఇంగ్లీష్ మీడియం కోర్సులు అందుబాటులో ఉన్నాయని సిబ్బంది తెలుపుతున్నారు. అదే విధంగా గత సంవత్సరం లకావత్ తరుణ్ అనే ఎంపీసీ విద్యార్థి జాతీయస్థాయిలో విశేషంగా రాణించి ఎన్.ఐ.టీ జలంధర్ లో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ చేస్తూ ఉండటం రాయల వినయ్ ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ హైదరాబాదులో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ కోర్సులో ఇంజనీరింగ్ చేస్తూ ఉండటం, ఆర్ట్స్ విద్యార్థులు అండ్ కమ్యూనికేషన్ కోర్సులో ఇంజనీరింగ్ చేస్తూ ఉండటం ఆర్ట్స్ విద్యార్థులు సైతం ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లో, తెలంగాణ యూనివర్సిటీ క్యాంపస్, నిజాం కళాశాలలో ఇంటిగ్రేటెడ్ పిజి కోర్సులలో జాయిన్ అవ్వడం కళాశాల పనితీరుకు గీటురాయిగా అందరూ చెప్పుకుంటున్నారు.

## 23వ తేదీ నుండి ఏకుల పోతమ్మ జాతర

దమ్మపేట, మార్చి 21 (ప్రభాతవార్త): ఈనెల 23వ తేదీ నుండి శ్రీశ్రీశ్రీ ఏకుల పోతమ్మ అమ్మవారి జాతర మహోత్సవం జరుగుతుందని ఆలయ కమిటీ మాజీ చైర్మన్ దొడ్డా రమేష్ తెలిపారు. మండల పరిధిలోని మొద్దులగూడెం సమీపంలో స్టేట్‌హైవేకు ఆనుకొని స్వయంభూగా వెలిసిన ఏకుల పోతమ్మ అమ్మవారి తిరుణాలు 23,24,25 తేదీల్లో ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో భక్తులకు మహా అన్నదానం అదే విధంగా సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పోలింగ్ కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలి : ఆర్డీవో గణేష్



ముదిగొండ,మార్చి 21, (ప్రభాతవార్త): ముదిగొండ మండలం సెక్టోరల్, పోలీస్ అధికారులతో గురువారం ముదిగొండ తహశీల్దార్ కార్యాలయంలో రెవిన్యూ డివిజనల్ అధికారి, మధిర నియోజకవర్గ సహాయ రిటర్నింగ్ అధికారి జి గణేష్ సమావేశం నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల తహశీల్దార్ వై రామారావు, ఎంపీడీవో ఎం శ్రీధర్‌స్వామి, ఎస్ఐజి నరేష్, ఎంపీవో సూర్యనారాయణ, వ్యవసాయాధికారిని ఎం రాధ, నీటిపారుదల శాఖ డీఈ జె పెద్దబాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై అవగాహన



కారేపల్లి,మార్చి 21,, (ప్రభాతవార్త): మానసిక ఉల్లాసానికి సంపూర్ణ ఆరోగ్యానికి ప్రతినిత్యం క్రీడలలో పాల్గొంటే ఆరోగ్యంగా ఉంటారని ఎమ్మార్వో సంపత్ ఎస్సై రాజారామ్ అన్నారు గురువారం నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో కారేపల్లిలోని



కేజీబీవీ జూనియర్ కళాశాలలో ఓటు వినియోగం పై అవగాహన, బ్లాక్ లెవల్ స్పోర్ట్స్ మీట్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కారేపల్లి తాసిల్దార్ సంపత్ ఎస్సై రాజారామ్ లు హాజరై ఓటర్ అవేర్నెస్ బ్రోచర్‌ను ఆవిష్కరించి, బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభించారు. ఆ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఓటుని నమోదు చేసుకోవాలంటే ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండేదని, నేటి పరిజ్ఞానంతో ఫోన్లో యాప్ ద్వారా ఐదు నిమిషాల్లో మనం ఉన్న చోట నుండి ఆన్లైన్ ద్వారా ఓటును నమోదు చేసుకోవచ్చని అన్నారు. నమోదు చేసుకున్న ఓటును ప్రతి ఒక్కరు ఎటువంటి ప్రలోభాలకు తలొగ్గకుండ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం గెలుపొందిన విజేతలకు ఎస్సై రాజారామ్, ఎమ్మార్వో సంపత్ చేతుల మీదుగా ఫీల్డ్ సర్టిఫికెట్లు అందజేసారు ఈ కార్యక్రమంలో కేజీబీవీ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ యూన్సీ సౌజన్య, ప్రజ్వల యువజన సంఘం అధ్యక్షులు చింతమాల పాపయ్య, పీడీలు సీతా కళ్యాణి, సుల్తాన్, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొంగులేటి పుట్టినరోజు వేడుకలు



నేలకొండపల్లి, మార్చి 21 (ప్రభాతవార్త): బిజెపి జాతీయ నాయకుడు, తమిళనాడు రాష్ట్రం సహయ ఇంచార్జ్ పొంగులేటి సుధాకరరెడ్డి జన్మదినోత్సవంను పురస్కరించుకుని గురువారం కొత్తకొత్తూరు గ్రామం నందు మండల బిజెపి కమిటి ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బర్త్‌డేకేక్‌ను బిజెపి నాయకులు కట్ చేసి అందరికి పంచారు. వృద్ధులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు కోటి హనుమంతరావు, బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షేక్.షరీఫుద్దీన్, మండల బిజెపి ప్రధాన కార్యదర్శులు పాగర్తి సుధాకర్, సూరేపల్లి జ్ఞానరత్నం, బిజెపి మండల మైనార్టీ మోర్చా అధ్యక్షుడు సయ్యద్ మొహినుద్దీన్, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు రామావత్ దేవల, బిజెపి మండల నాయకులు కంది రామకృష్ణాచారీ, నాగుల్‌మీరా, బొమ్మ వెంకటేశ్వర్లు, గొనుగుంట్ల వీరయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేయాలి



నేలకొండపల్లి, మార్చి 21 (ప్రభాతవార్త): పేదల సాగుభూమి, ఇళ్ళ స్థలాలు, ఇళ్ళు, రేషన్‌కార్డులు, పెన్షన్ల వంటి సమస్యల పరిష్కారం కోసం రానున్న కాలంలో సిపిఎం కార్యకర్తలు పోరాటాలు నిర్వహించాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి పిలుపు నిచ్చారు. గురువారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వీరతెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధురాలు, సిపిఎం సీనియర్ నాయకురాలు అమరజీవి మల్లు స్వరాజ్యం వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. మల్లు స్వరాజ్యం చిత్రపటంకు పలువురు సిపిఎం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కేవి రామిరెడ్డి మాట్లాడుతూ దోపిడి లేని సమాజం కోసం మల్లు స్వరాజ్యం అహర్నిశలు పోరాడారని ఆయన అన్నారు. మల్లు స్వరాజ్యం ఆశయాల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు, మండల సిపిఎం నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చ నర్సింహారావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, బెల్లం లక్ష్మీ, దుగ్గి వెంకటేశ్వర్లు, సామాల మల్లికార్జున్‌రావు, మందడపు ప్రకాషరావు, కందరబోయిన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్ష కేంద్రాలు పరిశీలన

### రాష్ట్ర పరిశీలకులు జాయింట్ డైరెక్టర్ సర్వీసెస్ మదన్ మోహన్

ముదిగొండ,మార్చి 21, (ప్రభాతవార్త): మేడేపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్నటువంటి 10వ తరగతి పరీక్షా కేంద్రాన్ని రాష్ట్ర పరిశీలకులు జాయింట్ డైరెక్టర్ సర్వీసెస్ మదన్ మోహన్ గురువారం పరిశీలించారు.

# రీసెర్చ్ సామాజిక స్పృహతో కలిగి ఉండాలి

## శ్రీచైతన్య విద్యాసంస్థల కృషి అభినందనీయం

## శ్రీ చైతన్య మహోత్సవంలో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్





**ఖమ్మం విద్యావిభాగం,మార్చి21, ప్రభాతవార్త:**

రీసెర్ చ్రపట్ల విద్యార్థులలో సామాజిక దృక్పథం కలిగి ఉండాలని, విద్యతో పాటు రీసెర్చ్ పట్ల సామాజిక స్పృహ కలిగి ఉన్నప్పుడే విద్యార్థులకు మంచి గుర్తింపు వస్తుందని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. పొన్నేకల్‌లోని శ్రీ చైతన్యఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రీసెర్చ్‌లో సాంస్కృతిక కార్యాక్రమాల కొరకు రెండు రోజుల పాటు నిర్వహించే శ్రీ చైతనోత్సవ్ 2024ను ఖమ్మంజిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, స్టేట్ బోర్డ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ సెక్రటరీ ఏ.పుల్లయ్య, డిప్యూటీ జనరల్ మేనేజర్ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఉజ్వల్ కుమార్ బెహరా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వి.పి.గౌతమ్ మాట్లాడుతూ దేశ విదేశాల్లో విద్యార్థులు రీసెర్చ్ పట్ల సామాజిక స్పృహతో ఎలా ఉంటారో ప్రస్తావించారు. శ్రీచైతన్య విద్యార్థులు కూడా మరింత సామాజిక స్పృహతో సమాజానికి ప్రస్తుతం కావాల్సిన సేవ చేయాలని విద్యార్థులు దీనిని ఒక బాధ్యతగా నిర్వహించాలన్నారు. సామాజిక బాధ్యతగా బ్లడ్ డోనేషన్, అనాధాశ్రమల సందర్శన వంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో స్పూర్తిదాయకమని పేర్కొన్నారు. స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ తెలంగాణ సెక్రటరీ పుల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులు విద్యపట్ల మరింత శ్రద్ధగా ఉండాలని, సమాజం పట్ల బాద్యతతో మెలగాలని నూతన ఆవిష్కరణలకు మరింత బాద్యతగా సమాజానికి ఉపయోగపడేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉజ్వల్‌కుమార్ బెహరా, కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయిగీతిక, కళాశాల డైరెక్టర్ శ్రీవిద్య, ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, సీఈవో శ్రీనివాస్, ఏవో వైశాలి, వివిధ విభాగాల అధిపతులు సుదర్శన్, రాజేష్, కృష్ణ ప్రసాద్, డాక్టర్ హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు పాటించాలి

## వీడియో కాన్ఫరెన్స్‌లో పోలీస్ కమిషనర్ సునీల్‌దత్



**క్రైం ఖమ్మం,మార్చి21, ప్రభాతవార్త:-**

పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా స్థానిక పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ తెలిపారు. ఎన్నికల సందర్భంగా పోలీస్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ ముందు జాగ్రత్తగా హిస్టరీ షీటర్లు, చెడు నడత కలిగిన రౌడీషీటర్ల కదలికలపై పోలీసు నిఘా పెట్టాలని, ఏదైనా అనుమానం వస్తే వెంటనే అదుపులోకి తీసుకుని బైండోవర్ చేయాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు. నేరాలకు పాల్పడకుండా రౌడీషీటర్లకు కౌన్సిలింగ్‌తో పాటు పెండింగ్‌లో ఉన్న నాన్‌బెయిలబుల్ వారెంట్లు జారీ చేయాలని సూచించారు. అక్రమ నగదు, మద్యం, ప్రలోబాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో 12ఎఫ్ఎస్టి, 15ఎస్ఎస్టి, 2ఇంటిగ్రేటెడ్ ఇంటర్ స్టేట్ చెక్‌పోస్టులు, 10ఇంటర్ స్టేట్ చెక్‌పోస్టులు, 8 ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టులలో 24/7 నిఘా ఉండాలన్నారు. అదే విధంగా సాధారాణ ప్రజలు, ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. క్రిటికల్ వల్నరబుల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపులో ఎన్నికల మార్గదర్శకాలు పాటించాలని అన్నారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పోలీస్‌శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని ఇందులో భాగంగా ఆయుధాల లైసెన్స్ కలిగి ఉన్నవారు వెంటనే వాటిని స్థానిక పోలీస్ స్టేషన్లలో డిపాజిట్ చేయాలని సూచించారు. గత ఎన్నికల్లో నమోదు అయిన కేసులు, చార్జ్‌షీట్ దాఖలు, తుది నివేదికను ఈ సందర్భంగా పరిశీలించారు. సి-విజిల్ అప్లికేషన్స్‌పై విస్తృత ప్రచారం చేయాలని, యువతతో సమావేశాలు నిర్వహించి, సి-విజిల్ వినియోగంపై అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల ప్రక్రియను కేంద్ర ఎన్నికల కమీషన్ నిశితంగా పరిశీలిస్తోందని ఎలాంటి లోపాలకు తావు లేకుండా ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు పాటిస్తూ సమర్ధవంతంగా విధుల నిర్వహించాలని ఆదేశించారు. పోలీస్ కమీషనరేట్ పరిధిలో పోలీస్ విధులు సులభతరం చేయడంతో పాటు మెరుగైన పోలీసింగ్, జవాబుదారీతనం పెంపొందించేందుకు పోలీస్ స్టేషన్ పరిధిని మూడు నుండి నాలుగు సెక్టార్లగా విభజించి ఎస్సై, ఏఎస్సై, హెడ్ కానిస్టేబుళ్లకు బాధ్యతలు అప్పగించేందుకు వీలుగా మ్యాపింగ్ సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి లా ఆర్డర్ ప్రసాద్‌రావు, ఏఎస్‌పి అవినాష్‌కుమార్ పాల్గొన్నారు.


# మన ఇసుక మన వాహనం ప్రారంభించిన తహసిల్దార్

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త**

ఇసుక వాహనం ఆన్‌లైన్ బుకింగ్ ద్వారా ఇసుక విక్ర యాలు నిర్వహించనున్నట్లు బూర్గంపహాడ్ మండల తహ సిల్దార్ ముజాహీద్ అన్నారు. గురువారం మండల పరిధిలోని సోంపల్లి గ్రామంలో మన ఇసుక మన వాహనం ద్వారా ఇసుక ఆన్‌లైన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. రాష్ట్రం ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన ఇసుక పాలసీ విధానం వల్ల ఇసుక ఇక నుంచి చౌక ధరకు ఇసుక లభించనున్నట్లు పేర్కొన్నారు. ఆన్‌లైన్ ద్వారా ఇసుక విక్రయాలు నిర్వహించేందుకు సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ద్వారా అధునాధన సాఫ్ట్‌వేర్‌ను రూపొందించినట్లు తెలిపారు. ప్రస్తుతం సోంపల్లి గ్రామంలో ఇసుక రీచ్ ద్వారా ఇసుక లభ్యమవుతుందని తెలిపారు. మొదటగా సోంపల్లి గ్రామంలో ఇసుక రీచ్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఆయా రీచ్‌లలో ఇసుక రవాణా చేసేందుకు అవకాశం ఉందన్నారు. ఇసుక రీచ్‌ల వద్ద ప్రభుత్వ ఉద్యోగు లను ఉంచనున్నట్లు తెలిపారు. శ్యాండ్‌బాక్స్ విధానంలో ఎక్కడి నుంచైనా ఇసుక తరలించేందుకు ట్రాక్టర్ యజమా నులు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మాత్రమే అవకాశం ఉంటుందని, ఇసుక కావాలని రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యక్తికి, ట్రాక్టర్ యజమానికి, డ్రైవర్ స్కెల్ మేసేజ్ చేయడంతో పాటు ఇసుక రవాణా చేసే ట్రాక్టర్ జీపీఎస్ విధానాన్ని అనుసంధానం చేయడం ద్వారా ఇసుక రవాణా చేసే ట్రాక్టర్ ఎక్కడ ఉందో స్పష్టంగా తెలుసుకునేందుకు వీలు ఉంటుందని అన్నారు. ఇసుక రవాణాకు సంబంధించిన చెల్లింపులు ఆన్‌లైన్ విధానం ద్వారానే జరుగుతాయని, నేరుగా చెల్లింపులు లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆరై నర్సింహారావు, ఎస్ఆర్వో రామ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి





## - జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు
## - సరిహద్దు పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమన్వయ సమావేశంలో ఎస్పీ

**కొత్తగూడెం క్రైం, మార్చి 21 - ప్రభాతవార్త:**

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పటిష్టమైన చరనయలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. ఇందులో భాగంగానే గురువారం జిల్లా లోని సరిహద్దు కలిగి ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లా పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమన్వయ సమావేశాన్ని ఏరార్పటు చేరశారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్‌రాజు ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతితో మాట్లాడారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున జిల్లాల సరిహద్దుల్లో ఏర్పా టు చేసిన చెక్‌పోస్టుల వద్ద అధికారుల సమన్వ యం పాటిస్తూ ఎప్పటికప్పుడు పకడ్బ ందీ చర్యలు చేపట్టేలా ఈ సమావేశంలో చర్చిం చారు. ఎన్నికల్లో అక్రమంగా నగదు మదనయం సరఫరాను నిరోదిం చేందుకు 12 ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్టులను, 10 ఇంటర్ డిస్ట్రిక్ట్ బోర్డర్ చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగింద ని అన్నారు. సమావేశంలో పాల్వంచ డీఎస్పీ జంగారెడ్డిగూడెం డీఎస్పీ, పోలవరం డీఎస్పీ, సరిహద్దు పోలీస్ స్టేషన్ల సీఐలు పాల్గొన్నారు.



# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేద మంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

**పాల్వంచ, మార్చి 21 - ప్రభాతవార్త:**

పదవ తరగతి పరీక్షల నిర్వహణలో భాగంగా మౌలిక సదుపాయాలు సరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అధికారులను ఆదేశించారు. గురువారం పాల్వంచ కేటీపీఎస్ డీఏవీ మోడల్‌స్కూల్‌లో ఏర్పాటు చేసిన పరీక్షాకేంద్రాన్ని ఆమె సందర్శించి తనిఖీ చేశారు. పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మాస్ కాపీలు జరగకుండా బాధ్యులు పర్యవేక్షించాలన్నారు. ఇన్విజిలేటర్లు ఎటువంటి పొరాపట్లకు తావు లేకుండా విధులు నిర్వహించాలని, ఏదైనా పొరపాట్లు జరిగితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఆమె వెంట ఆర్డీవో మధు, పాల్వంచ తహసీల్దార్ వివేక్, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ స్వామి పాల్గొన్నారు.

# ఖమ్మంలో రజాకర్ సినిమా సందడి

## ఆదిత్య ధియేటర్‌లో సినిమా యూనిట్



**ఖమ్మం కల్చరల్, మార్చి21, ప్రభాతవార్త:-**



గొప్ప చారిత్రాత్మకమైన చిత్రం సమర క్రియేషన్ సమర్పించు రజాకర్ సినిమా యూనిట్ గురు వారం రాత్రి ఖమ్మం ఆదిత్య ధియేటర్‌ని దర్శించి ప్రేక్షకులతో ముచ్చటించారు. దీంతో ఖమ్మంలో సినీ సందడి నెలకొంది. ఈ చిత్రానికి హాజరైన ప్రేక్షకులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ అభివాదాలు తెలిపారు. సినీ దర్శకులు సత్యనారాయణ, నటినటులు బాబిసింహ, తేజ్ సప్రూవ్, అనసూయభరద్వాజ అర్జున్ విజయ్, సినిమాటోగ్రఫీ రమేష్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ చిత్రాన్ని ఆదరించాలని తెలంగాణలో గత చరిత్రను చాటి చెప్పే సినిమా ఇదేనన్నారు.